ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI"
Phone: Editorial—72137
Office: Three Lines—72126

Regd. No. H/SD-6 ఉదయం

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

గొప్ప తగ్గింపు అమ్మకం
5 నుండి 50%
(17.7.74 నుండి 31.7.74 వరకు)
అన్ని రకాల వస్త్రాలపైన విచ్చేయండి.
చోటాయి టేడింగ్ కంపెనీ
జాలీ పోస్ట్ ఆఫీసు ఎదుట, పళ్లర్‌గట్టి, హైదరాబాద్
ఫోను : 41482

ఇబ్బంది లేకుండా మంచి సర్వీసుకు
శ్రీ వెంకటేశ్వర రోలింగ్ షట్టర్స్
(సర్వీ అండ్ విండోస్)
తయారు చేయువారు
శ్రీ వెంకటేశ్వర రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
నెం. 1, న్యూబోయిగూడ, సికిందరాబాద్.
ఫోన్ : 74878

113181

సంపుటి : 14 సంచిక 269 • సికిందరాబాద్ 6—7—1974 శనివారం • 4 పేజీలు : 18 పైసలు

అర్హులైన వారెవ్వరికీ నష్టంలేనరీతిలో రాష్ట్రపతి ఉత్తర్వు అమలు

స్థానిక అభ్యర్థి నివాసంపై ఉభయ శాసన సభలలో ముఖ్యమంత్రి వెంగళరావు హామీ

(ఆంధ్రభూమి వార్తలు)
హైదరాబాద్, జూలై 5

విద్యా సంస్థలలో ప్రవేశాలను కేంద్రం చేసిన రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వు అమలు చేయడంలో అర్హులైన అభ్యర్థులెవ్వరికీ అన్యాయం జరుగకుండా ఇబ్బంది కలుగకుండా చూడగలమని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు హామీ ఇచ్చారు.

రాష్ట్రపతి శాసన సభ ఉభయ సభలలోను యీ అంశంపై ఒక ప్రకటనచేస్తూ ముఖ్యమంత్రి అలా అన్నారు. ముఖ్యంగా జంట నగరాలకు సంబంధించినంతవరకు, ఇతర రాష్ట్రాల ప్రవేశార్హతలు ఉంటే, యీ ఉత్తర్వు అమలు చేయడంవలన ఏ అభ్యర్థికి నీళ్లు లభించకపోకుండా చూడటానికై కొన్ని రకాల విద్యా తరగతులలో అవసరమైన సందర్భాలలో, రాష్ట్రాలకు పాటుపడికపై సీట్లను పెంచాలని ప్రభుత్వం అనుకుంటున్నదని, ఏ విద్యా తరగతులలో యీ సీట్లు హెచ్చింపు అవసరమౌతుందో ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

రిపబ్లికన్ పార్టీ సభ్యురాలు శ్రీమతి ఈశ్వరీబాయ్ పశ్నలకు 341 సభ్యులు బదులు కేంద్ర విధాన సభలో యీ అంశాన్ని పరిశీలనకు తీసుకు పరిశీలిస్తారని ముఖ్యమంత్రి తెలిపారు.

నగర కళాశాలలో ఎం.బి.బి.ఎస్, బి.ఇ తరగతులలో ఇంతకు ముందు మంజూరుచేసిన 50 సీట్లు యీసంవత్సరం కూడా కొనసాగించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినదని ప్రభుత్వం లేక యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలు, వైద్యకళాశాలలో యీ సంవత్సరానికి సీట్ తగ్గింపు ఉండదని కూడా ముఖ్యమంత్రి తెలిపారు.

ఉస్మానియా యూనివర్సిటీలో ఎం.ఎస్.సి ఫిజిక్స్ ఎం ఎస్.సి (కెమిస్ట్రీ) తరగతులలో సీట్ సంఖ్య పెంచుతున్నట్టు కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

"ఈ ఉత్తర్వు అమలువల్ల ఎవరికీ నష్టం కలుగకుండా చూడటానికే మేము తగు చర్యలు గైకొంటామని మరో సారి సభకు నాటి కిస్తున్నాను." అని ముఖ్యమంత్రి ప్రకటించారు.

హైదరాబాద్‌లో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు గైకొంటున్నది పార్లమెంట్ వర్షాకాల సమావేశంలో ఇందుకొక బిల్లు ప్రవేశ పెడుతున్నారు. ఈ యూనివర్సిటీ ఏర్పాటుతో రాష్ట్రంలో విద్యాసౌకర్యాలు పెరుగగలవని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ అంశాన్ని ఉన్నత దృక్పథంతో పరిశీలించి, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి జేయవలసినదిగా శ్రీ వెంగళరావు సభ్యులకు విజ్ఞప్తి చేసారు.

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌తో యీ అంశాన్ని గూర్చి చర్చించినని అవసరమైతే సీట సంఖ్య పెంచవచ్చునని ముఖ్యమంత్రి తెలిపారు.

(మిగతా 2వ పేజీలో)

ఇద్దరు హౌసింగ్ బోర్డు అధికారుల సస్పెన్షన్

(ఆంధ్రభూమి వార్తలు)
హైదరాబాద్ జూలై 5

యూసుఫ్‌గూడలో హౌసింగ్‌బోర్డు సంస్థీకరణ సందర్భంగా జరిగిన హౌసింగ్ బోర్డు అధికారులను సస్పెండ్ చేసినట్టు నేడు విధానసభలో మంత్రి ఎం వి కృష్ణారావు చెప్పారు.

శ్రీ ఎస్ శ్రీనివాసులురెడ్డి వేసిన ప్రశ్నకు మంత్రి కృష్ణారావు సమాధానమిస్తూ హౌసింగ్‌బోర్డు అధికారులు, మాజీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసుల సేకరణ పి వి. నరసింహారావు మాజీ తహసీల్దార్ (భూముల సేకరణ) ఎస్ ఎ. రహీమ్‌పై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డిపార్టుమెంటల్ విచారణ జరిపే వరకు సస్పెన్షన్‌లో ఉంచారని కెగ్మ్ జాంచీ సి ఐ.డి. ఈ కేసును దర్యాప్తు చేస్తున్నదని తెలిపారు.

యూసుఫ్‌గూడా స్థలసేకరణవిషయంలో హౌసింగ్‌బోర్డు అధికారులపై ఆరోపణలు కల రెండు లేఖలు రాష్ట్రపతి పాలన కాలంలో ప్రభుత్వానికి అందాయని, బోర్డు అధికారులు రికార్డులనుమార్చివేసి యీ సుప్రీగూడాలో సేకరించిన 44 ఎకరాల స్థలానికి రక్షిత కౌలుదారిని సృష్టించారని ఆ కౌలుదారు పేర అరు లక్షల రూపాయలను తీసుకొని ఆయనకు 11 వేల రూపాయలు మాత్రమే ఇచ్చారని ఆ లేఖలో తెలిపారని మంత్రి తెలిపారు.

అధికారులు అనధికారులు కుమ్మకయి లక్షల రూపాయలు కాజేసి అసలయిన భూమి యజమానికి నష్టపరిహారానికూడా ఆ లేఖలో కలదు.

ఈ వ్యవహారంలో తప్పుచేసినవారిపై ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుందని మంత్రి వివరిస్తూ అనగా శ్రీ ఎ శ్రీరాములు మంత్రి దానిని చులకనగా తీసుకుంటున్నారని అభ్యంతరం తెలిపారు. ముఖ్యమంత్రి లోక్యం కల్పించుకొని మంత్రి కోపంగా సమాధానమివ్వాలా? అని ప్రశ్నించారు. సభ్యులు ఈ విషయమైనట్టుక్కువ సమాధానాన్ని కోరగా ఈ అంశాన్ని మరో నాటికి వాయిదావేయాలని మంత్రి స్పీకర్‌నుకోరారు.

జయప్రకాశ్ కలకత్తా రాక సందర్భంగా ఇరువర్గాల మధ్య ఘర్షణ

(కలకత్తా జూలై 5 (పి.టి.ఐ)

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ కలకత్తా రాక సందర్భంగా కమ్యూనిస్టు, ప్రతిపక్ష కాంగ్రెస్, జనసంఘ్ కార్యకర్తల నడి ఉదయం హౌరా స్టేషన్‌లో ఘర్షణకు తలపడ్డారు.

కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన గల 'యువ సంఘ' విద్యార్థి సమాఖ్య సభ్యులు శ్రీ జయప్రకాశ్ రాకకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపారు. నినాదాలు చేసారు. అయితే ఆయనకు స్వాగతం పలుకడానికై వెళ్లిన జనసంఘ్, ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యకర్తలు కమ్యూనిస్టుల చర్యలను అడ్డుకుంటూ నినాదాలు చేసారు దీనితో ఉభయ వర్గాలవారు ఘర్షణకు తలపడారు పోలీసులు వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

మూడు రోజుల పర్యటనపై కలకత్తా వచ్చిన సర్వోదయ నాయకుని భద్రత కోసమే వచ్చిన బెంగాల్ ప్రభుత్వం గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినది.

అస్సామ్‌లో వరదల ఉధృతం

గౌహతి, జూలై 5 (పి.టి.ఐ)

అస్సామ్‌లోను, అరుణాచల్ ప్రదేశ్‌లోని విస్తృత ప్రాంతాలు వరదలవల్ల జలమయమైనవి.

వరదల జలమధ్య చిక్కుపడిపోయినవారికి విమానాల ద్వారా ఆహార పదార్థాలు పంపుతున్నారు.

ఒక్కొక్క బరాక్‌వాడి ఉపనదులు ఇప్పటి ప్రమాదస్థాయి మించి ప్రవహిస్తున్నాయి.

60 వేల హెక్టార్ల ప్రాంతం జలమయమైనది గత నెల 22 నుండి ప్రవహించిన రాక పోకలు నిలిచిపోయినవి. లక్షలాది మంది నిరాశ్రయులైనారు.

అరుణాచల్ ప్రదేశ్‌లో విద్యాసంస్థలు మూసివేశారు. బ్రహ్మపుత్రలోని పరివాహప్రతిలోకి వరద నీరు ప్రవేశించగా రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

పోలీసు అధికారుల ప్రమోషన్ కోటా పెంచాలని యోచన

(ఆంధ్రభూమి వార్తలు)
హైదరాబాద్ జూలై 5

రాష్ట్రపోలీసు అధికారులకుండే ఐపిఎస్ హోదాకు ప్రమోషన్ కోటాను 26 శాతం నుండి 40 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు రాష్ట్రవిధాన సభలో చెప్పారు.

అఖిల భారతసర్వీసుల ఉద్యోగాల ప్రమోషన్ కోటాను పెంచే విషయంలో కేంద్ర ప్రభుత్వపు స్పష్టతకోసం ఎదురు చూస్తున్నామని, శ్రీ వంతా సత్యనారాయణకు సమాధానంగా చెప్పారు.

నిజామ్‌సాగర్ పరదలతలుపులు ఎత్తివేసి పెంచేపని ఈయేడాదిలో పూర్తి

ఇరిగేషన్ పద్దులు ప్రతిపాదిస్తూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్ జూలై 5

నిజామ్‌సాగర్ రిజర్వాయర్ పరిమాణాన్ని పాక్షికంగా పెంచే పనులు కొనసాగుతున్నవనీ, వరద తలుపుల (స్పిల్‌వే గేట్లు) ఎత్తు పెంచడానికి పనులు కొనసాగుతున్న పనులు ఈ సంవత్సరం ఆఖరులోగా పూర్తికాగలవని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు విధానసభలో ఇరిగేషన్ పద్దులను ప్రవేశపెడుతూ ప్రకటించారు.

మాజీ కేంద్ర ఇరిగేషన్ విద్యుత్శక్తి శాఖామంత్రి చేసిన సిఫారసుల మేరకు నిజామ్‌సాగర్ పాతిక్టు మరమ్మతుల పనిని శీఘ్రతరం చేస్తున్నారు. ఇదివరకు ఉన్న ఆయకట్టులోనేకాకుండా, అభివృద్ధి కాకుండా మిగిలిపోయిన 55 వేల ఎకరాల పాంతానికి కూడా ఈ మరమ్మతులవల్ల ప్రయోజనం కలుగుతుంది పూడికవల్ల తగ్గిపోయిన అనేకకోటి మనపు ఉంగల నిల్వ శక్తిని పునరుద్ధరిస్తున్నారు.

పోచంపాడు ప్రాజెక్టు

1976 జూలై నాటికి లక్షా 12 వేల ఎకరాలకు సీటి పారుదల సౌకర్యం కల్పించాలనికూడా నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు

పనుల బ్యాంకు సహాయంతో పోచంపాడు పాతిక్టు పనులు అనుకున్న ప్రకారం కొనసాగుతున్నాయి. ఉదయం రాత్రి పనులలో 92 శాతం, మధ్య రాత్రులో 91 శాతం పని పూర్తయ్యాయి. మొదటి రాత్రి కెనాల్ పనులన్నీ 1974 జూలై నాటికి + 1036కు జూలైనాటికి 3 + 1040కు పెంచాలని సంకల్పించబడింది పనుల అంకం ఒప్పందం క్రింది 72/1 మైలు వరకు పూర్తవగా కాల్వ పనులు కాంటాక్టు కివ్వబడ్డాయి. ఏరో కొన్ని భాగాలు మినహా 51వ మైలు వరకు మట్టి పని పూర్తి చేయబడింది 18,600 ఎకరాలకు పారదానికి నీరు కూడా వదలబడింది 1974 జూలై నాటికి 91,000 ఎకరాలకు, 1975 జూలై నాటికి 1.52 లక్ష ఎకరాలకు సీటి పారుదల సౌకర్యం కల్పించాలని సంకల్పించబడింది పధాన కాల్వ 42/4 మైలు వరకు లైనింగు పని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌కు అప్పగించబడింది. ఈ కాంటాక్టు విలువ 780 లక్షల 65 వేలు. ఈ పని 1976 జనవరినుండి పారంభమై రెండు సీజన్‌లలో పూర్తి కావలసి వున్నది. ఒక్కొక్క సీజను 6 మాసాల పాటు వుంటుంది. 64వ మైలువద్ద ఒన్నెలు పని కూడా 87 లక్షల 81 వేల విలువకు కాంటాక్టు కివ్వబడింది ప్రస్తుత కార్యక్రమం నివసరించి 1974 జూన్ నాటికి 24 గ్రామాలకు పునరావాసం కల్పించవలసివున్నది. కాగా 9 కేంద్రాలలో 18 గ్రామాల పని ఇదివరకే పూర్తయింది మిగిలిన 11 గ్రామాల పునరావాస కార్యక్రమం జరుగుతుంది తరువాత కాల్వలో 72వ మైలు తరువాతి పనులు ప్రపంచ బ్యాంకు ఒప్పందం కి దకు రావు కనుక మొదట అనుకున్న రీతిగా సీటి పారుదల సౌకర్యం కల్పించడంలో జాప్యం లేకుండా చూసే నిమిత్తం ఆ పనులనుకూడా పారంభించడానికి ముందుగా చర్య తీసుకోవాలని సంకల్పించబడింది. ఈ ఉద్దేశ్యంతోనే 1974-75 సంవత్సరంలో ఈ పనులకు కూడా అవసరమైన నిధులు ప్రత్యేకించబడ్డాయి. అని ఆయన చెప్పారు

1974-75 సంవత్సరానికి గల కేటాయింపు 14 కోట 50 లక్షల రూపాయలు.

(మిగతా 2వ పేజీలో)

"ప్రాజెక్టుల అయకట్టు నిర్ణయానికి కమిటీ"

బద్దం ఎల్లారెడ్డి సూచన

(ఆంధ్రభూమి వార్తలు)
హైదరాబాద్, జూలై 5

నీటిపారుదల పాతిక్టుల కింద ఆయకట్టు నిర్ణయం చేయడానికి ఒక కమిటీ ఏర్పాటు చేయాలని సి.పి బసవబుడు శ్రీ బద్దం ఎల్లారెడ్డి నేడు విధాన సభలో సూచించారు.

విద్యుచ్ఛక్తి నీటిపారుదల పద్దులపై చర్చ సందర్భంగా ఆయకట్టు నిర్ణయంలో మారుమూలకు నీరు అందేటట్లు చూడాలని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ పాతిక్టు త్వరలో పూర్తి జేసి తక్కలో కనీసం కనీసపు నీటిసరఫరా చేయాలని శ్రీ బద్దం ఎల్లారెడ్డి కోరారు. శ్రీశైలం పాతిక్టుకు ఇప్పటివరకు పాతిక్టుకూ మార్చి రాగా ఆసీలలో పొలంలకు నీరు సరఫరా చేయాలని కూడా ఆయన సూచించారు.

రైతులవద్ద నీటి పన్నుకత్తు మొత్తాలు వసూలు చేసే పద్ధతిని ప్రత్యేక్షక్తి కాలపరిమితిలోపల కూడా ఆయన సూచించారు.

[illegible] రెడ్డి శ్రీ [illegible] పరిషత్ అసెంబ్లీ అనంతరాయి శ్రీ జితేందర్‌రెడ్డి (ఇండి) శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి కూడా మాట్లాడారు.

ఘట్టో రక్షాపర్యటన వాయిదాపడిన సూచన

మాస్కో, జూలై 5 (పి.టి.ఐ)

పాకిస్తాన్ ప్రధాని భుట్టో రక్షా పర్యటన వాయిదాపడిన సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో ఇత్వన్ని సమస్యలే భుట్టో నిర్ణయానికితాంతంగా తెలుస్తున్నది.

దొంగనోట్ల కేసులో ఇద్దరు మహిళల అరెస్టు

(కలకత్తా జూలై 5 (పి.టి.ఐ)

పది రూపాయల దొంగనోట్లు తయారు చేసిన నేరంపై సెంట్రల్ కలకత్తాలో నిన్న ఇద్దరు మహిళను అరెస్టుచేసారు.

ఇక్కడికి 70 కిలోమీటర్ల దూరంలోని ఒక గ్రామంలో దొంగ నోట్లు అచ్చువేస్తున్న ఒక ముద్రణాలయాన్ని పోలీసులు జప్తుచేసారు 72 వేల రూపాయల మేరకు దొంగ నోట్లను పోలీసు పరచుకొన్నారు

అక్రమ ధనార్జనను అరికట్టడానికి బిల్లు

(ఆంధ్రభూమి వార్తలు)
హైదరాబాద్ జూలై 5

అక్రమంగా ఆర్జించినఆస్తిని సొమ్మును ఉపయోగకోవడంద్వారా దయోల్బణాన్ని అరికట్టడానికి ప్రభుత్వానికి అధికారాలు సంక్రమింపజేయడానికి ఉద్దేశించిన ఒక అనధికార బిలును ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎన్. వెంకటరత్నం నేడు విధానసభలో పనికి పెట్టారు.

ఈ బిల్లులక్ష్యం ప్రకటనలో ఇలా ఉన్నది. "దొంగనోట్లు, రుపరధనం, జూదం, అవినీతి, లంచాలు, వాయిదా వ్యాపారం, కమిషన్ వ్యాపారం, మానవ శక్తి దోపిడీ కొనసాగుతున్నందువల్ల ఆర్థిక వ్యవస్థలో దయోల్బణం పెరిగి రూపాయి విలువ తగ్గి అక్రమ ధనార్జనకు అనుకూల పరిస్థితి నెర్పడి సామాన్యుని జీవితం దుర్భరమై అశాంతికి హింసాదౌర్జన్యాలకు దోహదం కలుగుతున్నది

విద్యుచ్ఛక్తి కొరతను తట్టుకోవడం సాధ్యమే

విధాన సభలో పద్దులు ప్రతిపాదిస్తూ మంత్రి రాజారామ్ ప్రకటన

(ఆంధ్రభూమి వార్తలు)
హైదరాబాద్, జూలై 5

విద్యుచ్ఛక్తి కొరత సమస్యను ఐదవ ప్రణాళిక కాలంలో విద్యుచ్ఛక్తి కొరత తీవ్రతరమగదనివిశ్వసిస్తున్నట్టుమంత్రి రాజారామ్ నేడు విధాన సభలో చెప్పారు.

1974-75వ సంవత్సర విద్యుచ్ఛక్తి పద్దులు ప్రతిపాదిస్తూ ఆయన వివరంగా చెప్పారు

మినహాయింపులు పోను, ఐదవ ప్రణాళిక ఆఖరుకు విద్యుదుత్పాదక శక్తి 2428 మెగావాట్ల మేర ఉండగలదని విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి రాజారామ్ చెప్పారు

అనుకున్న ప్రకారం ఉత్పాదక శక్తి పెరిగితే, ఐదవ ప్రణాళిక ఆఖరుకు ఉంటుందని భావిస్తున్న 1700 మెగావాట్ గరిష్ఠ గిరాకీని కూడా తట్టుకోగలమని ఆయన వివరించారు.

రాష్ట్రంలో విద్యుదుత్పాదక శక్తి ప్రస్తుతం 667 మెగావాట్లు ఉన్నది అవసరమైనప్పుడు ఉపయోగించుకొనే నిమిత్తం హుసేన్‌సాగర్ థర్మల్ కేంద్రంలోని 20 మెగావాట్ల ఉత్పాదకశక్తి కలిగిన జనరేటర్ సెట్లను తగ్గించిన మరి 10మెగావాట్ల శక్తినీ అలాగే ఉంచారు. ప్రస్తుత ఉత్పాదకశక్తి 888 మెగావాట్లు కాగా, గరిష్ఠ గిరాకీ 652 మెగావాట్లు ఉన్నది

ఉత్పాదక శక్తిని పెంచడానికి ఐదవ ప్రణాళికలో ఈ కింది పథకాలాలో ఉత్పత్తి ప్రారంభించాలని సంకల్పించినట్టు ఆయన చెప్పారు.

కొత్తగూడెం థర్మల్ కేంద్రం మూడవ దశ-రెండు యూనిట్లు (220 మెగావాట్లు; దిగువ సీలేరు జలవిద్యుచ్ఛక్తి పాజెక్టు-నాలుగు యూనిట్లు (400 మెగావాట్లు), కొత్తగూడెం థర్మల్ కేంద్రం నాలుగవ దశ-రెండు యూనిట్లు (220 మెగావాట్లు); శ్రీశైలం-మూడు యూనిట్లు (880 మెగావాట్లు); నాగార్జునసాగర్ పంప్-సోరేజి పథకం-రెండు యూనిట్లు (100మెగావాట్లు); ఎగువ సీలేరు విస్తరణ - రెండు యూనిట్లు (120 మెగావాట్లు: విజయవాడ థర్మల్ కేంద్రం మొదటి దశ - రెండు యూనిట్లు (400 మెగావాట్లు).

వాటి మొత్తం ఉత్పాదక శక్తి 1790 మెగావాట్లు ఉంటుంది

ఆరవ పణాళికాకాలంలో మనరాష్ట్రంలో అణువిద్యుత్ కేంద్రం, సూపర్ థర్మల్ కేంద్రం రెండూ ఏర్పాటు కాగలవని ఆశిస్తున్నట్టు మంత్రి రాజారామ్ చెప్పారు

లక్ష్యం, సమీప కేంద్రాల నుండి రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి కేటాయింపులని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు.

అణువిద్యుత్ కేంద్రాలనుండి రాష్ట్రాలకు విద్యుచ్ఛక్తి కేటాయింపులను నిర్ణయిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం తెలిపిందనీ కేంద్ర నిర్ణయం కోసం వేచిఉన్నామనీ శ్రీ రాజారామ్ చెప్పారు.

అరబ్ రక్షణ మంత్రుల చర్చల ముగింపు

కైరో, జూలై 5 (ఎ పి పి)

ఇజ్రాయిల్ దాడుల నుండి లెబనాన్‌కు రక్షణ కల్పించే విషయమై అరబ్ దేశాల రక్షణ మంత్రులు, విదేశాంగ మంత్రుల చర్చలు ముగిసాయి రెండు రోజులపాటు జరిగిన ఈ సమావేశాలు మొన్న సమాప్తమైనవి సమావేశంలో లెబనాన్‌కు రక్షణ విషయంలో ఇవ్వదగిన సహాయాన్ని గురించి మాట్లాడినట్టు అరబ్ లీగ్ సెక్రటరీ జనరల్ మహమ్మద్ రియాద్ చెప్పారు.

పాలస్తీనా విముక్తి పోరాటాన్ని గురించి కూడా సమావేశంలో చర్చించారు.

నగరంలో విద్యార్థుల తరగతుల బహిష్కరణ

బస్సుచార్జీలను తగ్గించాలని కోరుతూ ముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పణ

(ఆంధ్రభూమి వార్తలు)
హైదరాబాద్, జూలై 5

ఉస్మానియా విశ్వవిద్యాలయం, దాని అధీన, అనుబంధ కళాశాలల విద్యార్థులు, ఇంజినీయర్ కాలేజీల విద్యార్థులు, స్కూళ్ల విద్యార్థులు నేడు తరగతులు బహిష్కరించి. బస్సుచార్జీల హెచ్చింపుపట్ల నిరసనగా నగరంలో ఊరేగింపు జరిపారు.

చెదురు మదురుగా రాళ్ళు రువ్వినా సంఘటనలు జరిగినప్పటికీ, మొత్తం మీద నేటి కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది రాళ్ళు రువ్విన సంఘటనలలో కొన్ని బస్సులు దెబ్బతిన్నాయి.

ఆ తరువాత, పదిమంది విద్యార్థినాయకులతోకూడిన ప్రతినిధివర్గం అసెంబ్లీ వద్దకువెళ్ళి, ముఖ్యమంత్రికి ఆయన మంత్రిమండలంలో ఒక మెమొరాండం సమర్పించారు.

బస్సు చార్జీలను పాతస్థాయికి తగ్గించాలనీ, సెలవులలో విద్యార్థులు తమ తమ స్వస్థలాలకు వెళ్ళడానికి రిబ్లేలవలెనే ఆర్ టి సి కూడా సగంచార్జీపై ప్రయాణం చేసే సౌకర్యం కల్పించాలనీ ఆ మెమొరాండంలో కోరారు

జీవితావసర వస్తువుల ధరలన్నీ పెరిగి సామాన్యునిపై ఒక వైపు భారం పెరిగిపోయిన తరుణంలో బస్సుచార్జీలను హెచ్చించడం పట్ల విద్యార్థులు నిరసన ప్రకటించారు.

ఈ కింది మూడు చర్యలు గైకొనాలని రాష్ట్ర ప్రభుత్వానికి వారు ఆ మెమొరాండంలో విజ్ఞప్తి చేసారు. ఆర్. టి. సి లో అమితమైన వృథా దుర్వినియోగం జరుగుతున్నదని వారు ఆరోపించారు.

(మిగతా 2వ పేజీలో)

కుంభవృష్టి వల్ల బొంబాయిలో పౌర జీవనం స్తంభన

మృతుల సంఖ్య 22కు పెరుగుదల: ట్రెయిన్, బస్సు సర్వీసుల విచ్ఛిత్తి

బొంబాయి జూలై 5 (పి టి ఐ)

ఇటీవలి కాలంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో 48 గంటలపాటు తరిపి లేకుండా సాగిన కుంభవృష్టివల్ల బొంబాయిలో 22 మంది ప్రాణాలు కోల్పోవడమే కాక రైలు, రోడ్డురవాణా యావత్తూ విచ్ఛిన్నమై పౌరజీవితం స్తంభించి పోయింది.

నేటి ఉదయం 8.30 గంటలతో అంతమైన 24 గంటల వ్యవధిలో 22 అంగుళాల వర్షం కురిసినందున కొలాబాలోని వాతావరణ పరిశోధనా కేంద్రం ప్రకటించింది. ఈ కేంద్రం ఏర్పాటైనప్పటి నుండి 12 సంవత్సరాలలో ఇదే అత్యధిక వర్షం.

నేడు ఉదయానికి వర్షం ఆగింది. మధ్యాహ్నానికి వాతావరణం మెరుగు కావడంతో మున్సిపల్ సిబ్బంది రహదారులపై నిలిచిన నీటిని తొలగించి శకటాల రాకపోకలకు వీలు కల్పించారు. మధ్యాహ్నం తిరిగి వాన ప్రారంభమైనదనీ జలులు ఇంకా పడుతూనే ఉన్నాయి.

రానున్న 24 గంటలలో భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణ పరిశోధనా కేంద్రం ప్రకటించింది.

పెక్కు చోట రైలు మార్గాలు జలమయం కావడంతో ట్రెయిన్ సర్వీసులు పూర్తిగా విచ్ఛిన్నమైనవి బొంబాయి నుండి దూర ప్రాంతాలకు మొత్తం 14 ట్రెయిన్లు రద్దయినవి

ఇళ్లు కూలిపోయి నిన్న ఉదయం నుండి ఇంతవరకు మరణించిన వారి సంఖ్య 22కు పెరిగింది

3వ క్రికెట్ టెస్ట్:

ఇండియా మొదటి ఇన్నింగ్స్ 165

వికెట్లు నష్టంలేకుండా ఇంగ్లాండ్ 117

బర్మింగ్‌హామ్, జూలై 5 (రాయిటర్)

భారత ఇంగ్లాండ్ జట్ల మధ్య చివరి 3వ క్రికెట్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో భారత జట్టు 165 పరుగులు మాత్రమే చేయగా, వికెట్ల నష్టమే లేకుండా నేడు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ జట్టు 117 పరుగులు చేసింది

ప్రస్తుతం 8 మ్యాచిల సిరీస్‌లో మొదటి రెండింటిని ఇంగ్లాండ్ గెలుచుకున్నది.

ఇంగ్లాండ్ తరపున బాటింగ్ ప్రారంభించిన డెన్నిస్ అమిస్ 57, డేవిడ్ లాయిడ్ 55 పరుగులు చేశారు. వారిద్దరు ఔట్ కాలేదు

ఇంగ్లీష్ బౌలర్ల దాటికి 34 పరుగులు సాధించి ఔట్ కాని వరూల్ ఇంజనీర్ మినహా మిగిలినవికెట్లన్నీ సులభంగానే పడిపోయాయి.

మొదటి ఇన్నింగ్స్‌లో భారత జట్టు స్కోర్ వివరాలు చిగువ విధంగా ఉన్నాయి:- గవాస్కర్-0 నాయక్-4, వడేకర్-38. విశ్వనాథ్-28. మన్‌కడ్-14. ఇంజనీర్-64 (ఔట్ కాలేదు), సోల్కర్-2, అబిద్ అలీ-6. వెంకటరామన్-0. ప సన్న-[illegible], శేఖ-0. ఎక్స్‌ట్రాలు-10 —మొత్తం-165

వికెట్ల పతనం:- 1-0, 2-17, 3-62, 4-81, 5-115, 6-129, 7-153, 8-156, 9-165.

పంచాయతీ సంస్థలనుండి విద్యారంగానికి విముక్తి

వి. పి రామవాదారి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి వార్తలు)
హైదరాబాద్, జూలై 5

విద్యాశాఖను బాగుచేయాలనే ఉద్దేశం గనుకఉండే విద్యామంత్రి వ్యవహారశైలిను తగ్గించుకొని కనీసం పది రోజులైనా నగరంలో ఉండి విద్యా శాఖ నిర్వహణను నితితంగా పరిశీలించాలని ఉపాధ్యాయుల పరిషత్ శ్రీ వి. పి. రామవాదారి నేడు విద్యాశాఖ పాలనా వ్యవహారాలపై చర్చను ప్రారంభిస్తూ అన్నారు.

నిర్ణయాలు తీసుకోవడంలో మితిమీరిన జాప్యం జరుగుతూ ఉండడం విద్యాశాఖలో పురాణ జాఢ్యమై పోయిందని పరిపాలన విద్యా పదానమైనదిగా లేదని ఆయన అన్నారు

విద్యాశాఖను సంస్కరించడానికి ఆయన 8 సూచనలు చేశారు. విద్యామంత్రికి సహాయం చేయడానికి ఇప్పుడున్న అదికారయంత్రాంగంకాక ప్రత్యేక సలహాదారులుండాలనీ, విద్యాశాఖ కార్యదర్శి వృత్తిపరంగా విద్యావేత్త అయి ఉండాలని ఆయన అన్నారు

ప్రాథమిక స్థాయినుండి ఉన్నత విశ్వవిద్యాలయ స్థాయివరకు విద్యా వ్యవస్థను పరిపాలనాపరిత్యా ఒకే శాఖద్వారా కొనసాగాలని పంచాయతీ సమితులు జిల్లా పరిషత్తుల అధీనంలోనుండి విద్యా సంస్థలను వెంటనే విముక్తం చేయాలని ఆయన సూచించారు.

విద్యామంత్రి శ్రీ మండిలి వెంకటకృష్ణారావు విద్యాశాఖను సంస్కరించడానికి సత్యుడు నిర్మాణాత్మకమైన సూచనలుచేస్తే పరిశీలించ గలమన్నారు.

రాష్ట్రపతి ఎన్నిక:

అహమద్‌కు మద్దతునై ప్రతిపక్షాలకు అభ్యర్థన

న్యూఢిల్లీ, జూలై 5 (పిటిఐ)

రాష్ట్రపతి పదవికి ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమద్‌ను బలపరచవలసిందిగా పార్లమెంటులోని ప్రతిపక్షాల నాయకులను కలుసుకొని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె రఘురామయ్య కోరారు

నిన్న రాత్రి మధ్యాహ్నం ఐదులుదేరే ముందే శ్రీయుతులు నాథ్‌పేయి, భూపేష్ గుప్త, శ్యామ్‌నందన్‌మిశ్రా, పి కె దేవ్, శ్యామ్‌లాల్ యాదవ్‌లతో శ్రీ రఘురామయ్య తర్కలు జరిపారు.

వారిలో కొందరు ప్రధాని ఇందిరా గాంధీనికూడా కలుసుకొన్నట్టు తెలుస్తున్నది

ఈ విషయంపై తమ పార్టీలను సంప్రదించవలసి ఉంటుందని వారిలో కొందరు చెప్పగా, అభ్యర్థి విషయంలో నిర్ణయానికి రాకముందే సంప్రదించి ఉంటే బాగుండేదని మరి కొందరన్నట్టు తెలుస్తున్నది.

ప్రతిపక్షాల్లో మధ్యకూడా సమాలోచనలు పారంభమైనాయి

శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమద్ ఎంపిక భారత ప్రజాస్వామ్యపు సెక్యులర్ స్వభావాన్ని పెంపొందించగలదనీ, అల్పసంఖ్యాక వర్గాలలో నూతన విశ్వాసం కల్పించగలదనీ రాజ్యసభలో ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుడైన శ్రీ నవలకిశోర్ ప్రకటించారు అన్ని వర్గాలవారు శ్రీ అహమద్‌ను బలపరచగలరని ఆయన ఆశాభావ పడినారు

తమి

పంచాంగం

శనివారం, జూలై 6

స్వస్తిశ్రీ బాంధవనామ సంవత్సర ఆషాఢ కృష్ణ విదియ రా॥ గం. 10-55 నిముల వరకు తదుపరి తదియ ఉత్తరాషాఢ మధ్యాహ్నం గం 1-47 నిముల వరకు తర్వాత శ్రవణం వర్జ్యం సాయం త్రం గం. 6-47 నిముల నుండి గం 7.28 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము ఉద్యోగప్రయత్నములకు, ప్రయాణములకు, గృహ వసతియందు మార్పులకు క్రీడారంగ సంబంధ విషయములకు శుభము.

మధ్యాహ్న సాయంసమయము వ్యాపారపు ఒప్పందములకు, గృహములు, భూములు కొనుగోలుదేయుటకు వినోదరంగ సభలకు శుభము.

వ్యవసాయరంగం:- వెండి బంగారముల ధర పెరుగుచుండు. నూనెగింజలు, పత్తి, జనపనార యథాతథముగా నుండు.

ఆంధ్రభూమి

శనివారం, జూలై 6

ప్రత్యేక పరిస్థితులు

రసాయనిక ఎరువులకు ప్రపంచ వ్యాప్తంగా కరువు ఏర్పడింది:- ఐక్యరాజ్య సమితికి అనుబంధ సంస్థ ఐన ఆహార వ్యవసాయ మండలి వారు ఇటీవల ఒక ఉప సంఘాన్ని నియమించి కరువుల సమస్యను పరిశీలించ వలసిందిగా కోరారు:- ఉప సంఘంవారు ఇటీవల రోమ్ నగరంలో సమావేశమై సమస్యను కూలంకషంగా పరిశీలించారు:- సంపన్న పశ్చిమ దేశాలలోనూ, అమెరికాలోనూ సైతం ఎరువులకు కొరత ఏర్పడిందనీ, అది 1977 వరకూ బహుశా ఉంటుందనీ తెలియజేసారు:- [illegible] చమంతటా పెరుగుతున్న [illegible] డుతో పాటు ఉత్ప[illegible] లేదు:- అదనపు క[illegible] ఇవాళ కొనుక్కొన్న అవి సద్వినియోగం లను ఇవ్వలేవు:- అధికోత్పత్తితో పాటు డిమాండుకూడా పెరుగుతున్నందువల్ల ఎరువుల రంగంలో అసమతుల్యత ఏర్పడింది:- కొరత బాధ తప్పించుకోవడానికి మార్గాంతరం ఏదీ లేదని ఉప సంఘంవారు కచ్చితంగా చెప్పేసారు:- కొరత భరించక తప్పదన్నారు:- దీని తాకిడి వర్ధమాన దేశాలకు ఎక్కువ తగులుతుందన్నారు:- వర్ధమాన ప్రపంచంలో మన దేశం 2వ భాగం గనుక కొరత బాధ మనల్ని ఎక్కువగా పీడిస్తుంది:- "వర్ధమాన" అనే పదానికి వెనుకబడిన అని అసలు అర్థం:- మనం ఆ కోవకే చెందుతాము:- ఎరువుల్ని భారీగా దిగుమతి చేసుకొనే వర్ధమాన దేశాలలో మన దౌకటి:- కొంత కాలం నుండి దేశంలో ఎరువులకు తీవ్రమైనకొరత వచ్చిపడి, సన్నకారు రైతులు నిస్పృహ పొందుతున్నారు:- ఇక ముందు ఈ పాటి దిగుమతులు కూడా తగ్గిపోతాయనేది భాయం:- దిగుమతులు కృశిస్తున్నకొద్దీ వ్యవసాయదారుల బాధ, బ్లాక్ మార్కెటింగ్, పంపిణీలో అవినీతి పెరుగుతాయి:- వ్యవసాయ రంగం ఇంతాసంతోషంలో పడుతుంది:- ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ వారు స్పష్టంగా హెచ్చరిస్తున్నారు గనుక మన కేంద్ర ప్రభుత్వం సవాలును ఎదుర్కొనడానికి మార్గం అలోచించాలిగదా? కేంద్రం యదా ప్రకారం సమస్యను కాలానికే వదలేసింది:- దేశంలో ఎరువుల ఉత్పత్తి అంతంత మాత్రం:- ఉన్న కర్మాగారాలైనా పూర్తి ఉత్పాదక శక్తితో పనిచేస్తాయా అంటే అందులో మళ్ళీ బోలెడన్ని చిక్కులు:- విద్యుచ్ఛక్తికి ముడి పదార్థాలకూ కొదవలేనంత కొరత వచ్చిపడింది:- కొరత అన్నింటిలోనూ బాధాకరమైనది మన పాలకుల వారల వారి దూరదృష్టి కొరత:-

నిజానికి సమగ్రమైన వ్యవసాయోత్పత్తి పాలసీని మన పాలకులు ఇంతవరకు రూపొందించలేక పోయారు:- ఇంత వరకు ఆకుల బొంత విధానాలతోనే సమస్యతో కుస్తీలు పడుతున్నారు:- విదేశాలనుండి ఎరువుల దిగుమతులు మందగించి, దేశంలో ఉత్పత్తి స్తంభిస్తే రాను రాను వ్యవసాయరంగం ఇక్కట్లకు లోనవుతుంది:- కలకాలం విదేశాలనుండి గోధుమలను దిగుమతి చేసుకుంటూ జీవయాత్ర సాగించలేముకదా? ఆహారోత్పత్తి పెంచాలంటే ఇప్పుడున్న పొలాలలోనే ఉత్పత్తి అధికం చేయాలి, అది అసాధ్యమైనవేళ పంట ఎకరాల విస్తీర్ణాన్ని పెంచుకుంటూ పోవాలి:- తక్కిన రాష్ట్రాలలో పరిస్థితులు ఎలాఉన్నాయో సరిగ్గా తెలియదు గాని మన రాష్ట్రంలో మాత్రం, వరిపంట విస్తీర్ణం క్రమంగా తగ్గిపోతూ వాణిజ్యపంటల విస్తీర్ణం ఎక్కువవుతున్నది:- రెండింటికి మధ్య ఉండవలసిన నిష్పత్తి అస్తవ్యస్తమైతే అచిర కాలంలోనే గడ్డురోజులు తప్పవు:- రాష్ట్రంలోని డెల్టా జిల్లాలలో రైతులు క్రమంగా వరిపండించడానికి విముఖత చూపిస్తూ, పొగాకు, చక్కెర పంటలవైపు మొగ్గుతున్నారు:- డెల్టా జిల్లాలలో ముఖ్యంగా ఖండసారి మిల్లులు గ్రామానికి రెండు చొప్పున పుట్టగొడుగులవలె మొలుస్తున్నాయి:- వాటిలో అధిక భాగం వాస్తవానికి ఖండసారి కాక అసలు చక్కెరనే ఉత్పత్తి చేస్తున్నాయి:- పాలక వర్గాల వారు చూసిచూడనట్లు వూరుకొంటున్నారు:- తద్వారా మిల్లు వాళ్లకు అనేక లాభాలు ఉన్నాయి:- చక్కెరను యథేచ్ఛగా స్వేచ్ఛా మార్కెట్‌లో విక్రయించుకోవచ్చు:- సర్కారు వారికి లెవీ చక్కెర సమర్పించనక్కరలేదు:- పొగాకు పంటలకు గిరాకీ ఎక్కువగా ఉన్నది:- కొంతకాలం క్రితం వరకు కృష్ణ, గోదావరి లంకల్లో వరిపండించే రైతులు ఇప్పుడు పొగాకు పండిస్తున్నారు:- చక్కెర, పొగాకు ఎగుమతులవల్ల విదేశ మారకం తృణమో పణమో లభిస్తుంది గనుక పాలకులు సంతోషిస్తున్నారు:- ఎలాగైనా సరే విదేశమారకాన్ని ఎక్కువ సంపాదించాలనే వ్యామోహంలో పడి మన పాలకులు అనేకానేక దుష్పరిణామాలను బుద్ధి పూర్వకంగా ప్రోత్సహిస్తున్నారు:- వాణిజ్య పంటలను ఎగుమతిచేసి తద్వారా విదేశమారకం ఆర్జించి, దానితో గోధుమల్ని ప్రభుత్వం దిగుమతి చేస్తున్నది:- "అసావాదిత్యో బ్రహ్మ" అన్నట్టు ఈ డొంక తిరుగుడు విధానానికి స్వస్తి చెప్పి నేరుగా తిండిగింజల ఉత్పత్తినే ఇక్కడ ఎక్కువ చేసుకొంటే ఇబ్బందులు ఉండవు కదా? వ్యవసాయరంగంలో క్రమంగా "దృశ్యమే మారిపోతున్నది:- చక్కెర ఫ్యాక్టరీలు ప్రతిష్ఠా చిహ్నాలుగా తయారైనవి:- స్థానిక రాజకీయ పెత్తందారులు, భారీ భూస్వాములూ వాటి స్థాపనకోసం ఎగబడుతున్నారు:- ఎన్ని మిల్లుల్ని స్థాపించినా చక్కెర కొరత తీరదు:- పెత్తందార్లకు మాత్రం అవి కనకవర్షం కురిపిస్తాయి:- పాలకవర్గాల వారికి విరాళాలు అర్పిస్తాయి:- ఇక పొగాకు ఉత్పత్తి విషయం చూడబోతే అధ్వాన్న శోచనీయ గాథ:- పొగాకు ఉత్పత్తినీ, దాని ఎగుమతులనూ పరోక్షంగా కంట్రోలుచేసి లబ్ధిపొందుతున్నది విదేశీయుల భారీ కంపెనీలు:- వాటికి అంతర్జాతీయంగా కాళ్ళోప్పలు ఉన్నాయి:- ఈక్కడ పొగాకు అర్జించే లాభాలు అతి గడుసుగా విదేశాలకు తరలిస్తున్నారు:- వీటన్నింటిని సమగ్రంగా దర్యాప్తుచేసి, వీటి విషయంలో ఎటువంటి పాలసీ అవసరమో పరిశీలించవలసిన సమయం ఆసన్నమైనా ప్రభుత్వం పట్టించుకోవడంలేదు -

పారిశ్రామిక రంగంలో విలాస వస్తువుల తయారీవల్ల జాతీయ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటున్నట్టుగానే వ్యవసాయ రంగంలో వాణిజ్య పంటల ప్రభావంవల్ల ఆహారరంగం దెబ్బతింటున్నది:- రసాయనిక ఎరువులు ఇప్పట్లో విదేశాలనుండి భారీగా దిగుమతి చేసుకొనే అవకాశంలేదు:- వాటి కొరత మరికొన్ని సంవత్సరాలవరకు పీడిస్తుంది:- చమురు పదార్థాల ధరల వలెనే ఎరువుల ధరలు కూడా వెనుకబడిన దేశాలవారి కొనుగోలు శక్తికి అతీతంగా పెంచాలని సంపన్న పాశ్చాత్య రాజ్యాలవారు నిశ్చయించారు:- ఇలాంటి పరిస్థితులలో మన ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి మౌలికంగా ఆలోచించవలసి ఉంటుంది:- రసాయనిక ఎరువుల కొరతను పచ్చి ఎరువుల ద్వారా పూర్తిగా భర్తీ చేయడం అసాధ్యం:- సాంద్ర వ్యవసాయం ఇంతకంటే మరి పెరగదు:- అంచేత వరిపంట విస్తీర్ణాన్ని పెంచడం ఒక్కటే శరణ్యం:- లభ్యమైన మేరకు రసాయనిక ఎరువుల్ని ఆహార పంటలకు మాత్రమే కేటాయించి వాణిజ్య పంటలను నిరాకరించాలి:- ఒక రకంగా ఇది కఠోరమైన పాలసీగాని మార్గాంతరం నిజానికిలేదు:- వాణిజ్య పంటలను కాస్త తగ్గించినా ప్రమాదం లేదు:- ఆహారరంగాన్ని మాత్రం అశ్రద్ధ చేయలేము:- చక్కెర ఎగుమతుల్ని నిషేధిస్తే ఇప్పుడు ఉత్పత్తి అయ్యే చక్కెర దేశ అవసరాలకు చాలును:- ప్రభుత్వం ఒక సమగ్రమైన విధానాన్ని రూపొందించి పండ్లతోటల విస్తీర్ణాన్ని, కూరగాయలు పండించే విస్తీర్ణాన్ని, వరిపంట విస్తీర్ణాన్ని ద్విగుణీకృతంచేసే తక్షణ చర్యలు తీసుకోవాలి:- గాలిఎటువీస్తే అటు మొగ్గే అవకతవక పాలసీలకు స్వస్తి చెప్పి, ప్రజల ఆహారానికి అధిక తమ ప్రాధాన్యం ఇవ్వాలి:-

లంచం తీసుకుంటున్న సమయంలో డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 5

రీజినల్ డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ అనీసుల్ ముల్క్ ఒక క్రిమినల్ కేసులో నిందితుడైన అవతార్‌సింగ్ నుండి నిన్న ఇక్కడ వేయి రూపాయలు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖవారు ఆయనను పట్టుకున్నారు.

సుల్తాన్‌బజార్ రీజినల్-3కు చెందిన రీజినల్ డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ అనీసుల్ ముల్క్ సైదాబాద్ బ్యాంక్ కాలనీలో ఉంటున్న అవతార్‌సింగ్ ఇంటికి వెళ్ళి వెయి రూపాయలు లంచంఇస్తే క్రిమినల్ కేసులో ఆయన (సింగ్ పక్షంవహిస్తానని వాగ్దానం చేసినట్లు నేరాక అధికార ప్రకటనలో పేర్కొన్నారు

(కరెన్సీనోట్లను రెట్టింపు చేస్తానంటూ ఒక పెనిశాధికారిని మోసగించిన నేరానికిగాను అవతార్‌సింగ్‌ను కోర్టు మాసాలకితం అరెస్టుచేసిన విషయం పాఠకులకు తెలుసు)

డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ అనీసుల్ ముల్క్ సింగ్‌నుండి వేయి రూపాయలు తీసుకొని జేబులో పెట్టుకోగానే ఆవినీతి నిరోధకశాఖ అధికారులు ఆయనను పట్టుకుని డబ్బు స్వాధీనం చేసుకున్నారు

ఆ తర్వాత వారు శాంతినగర్ పోలీస్ లైన్స్‌లోగల అనీసుల్ ముల్క్ ఇళ్ళను సోదాచేయగా అవతార్‌సింగ్‌కు చెందిన నిలువైన తివాచీతోపాటు డాక్యుమెంటు కాగితాలు, బ్యాంక్ పాస్ బుక్కులు, ఫిక్స్‌డ్ డిపాజిట్ రసీదులు తదితర వస్తువులు లభించాయి. వాటన్నింటిని కూడా అధికారులు స్వాధీన పరచుకున్నారు

అనీసుల్ ముల్క్‌ను అరెస్టుచేసి ఆ తర్వాత జైలుపై విడుదల చేసారు ప్రస్తుతం ఆయన సస్పెన్షన్‌లో ఉన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన

(1వ పేజీ తరువాయి)

నని ఆయన అంగీకరించారని శ్రీ వెంగళరావు చెప్పారు

రాష్ట్రపతి ఉత్తర్వుపై కొన్ని వర్గాలలో చెలరేగిన అపోహలను గూర్చి పస్తావిస్తూ ఉత్తర్వులోని వివిధ అంశాలను ముఖ్యమంత్రి వివరించారు.

కేంద్ర ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేయడం ద్వారా 1974 జూలై 1వ తేదీ నుండి రాజ్యాంగం 371వ సవరణచట్టాన్ని అమలులోకి తీసుకువచ్చినది ఆరు సూత్రాల పథకాన్ని అమలు చేయడానికి అవకాశం కల్పిస్తూ పార్లమెంట్ యీ చట్టాన్ని చేసినదని ఆయన అన్నారు

విద్యా సంస్థలలో ప్రవేశాల విషయంలో స్థానిక అభ్యర్థులకు తగినంతగా బాధ్యత ఇవ్వడానికిగాను రాష్ట్రమంతటా ఒకే విధమైన ఏర్పాటు చేయాలని, పార్లమెంటు ప్రకటనలోని రెండవ సూత్రం నిర్దేశిస్తున్నది రాజ్యాంగం 371వ సవరణ చట్టాన్ని అమలు చేయడంతోపాటే విద్యా సంస్థలలో ప్రవేశాలను కూడా క్రమబద్ధం చేస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు జారీ చేయడ జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు

విద్యా సమీకరణ విషయంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలకు సమానావకాశాలు సౌకర్యాలు కల్పించడమే యీ ఉత్తర్వు ప్రధానోద్దేశమని ముఖ్యమంత్రి వివరించారు

రాష్ట్ర ప్రభుత్వపు అభిప్రాయానికి లోబడి, రాష్ట్రంలోని యూనివర్సిటీలు ఇతర విద్యా సంస్థలలో ప్రవేశాలకు యీ ఉత్తర్వు వర్తిస్తుంది ప్రాథమిక పాఠశాలలు సెకండరీ పాఠశాలలకు ఇదివర్తించదు రాష్ట్రంలోని మూడు - ఆర్ద్ర శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా ఈ యూనివర్సిటీల పరిధులకు సరిపోయే విధంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలను మూడు మండలాలుగా విభజించారు ఒకొక్క మండలం ఆయాసి వర్సిటికి సానిక ప్రాంతంగా వ్యవహరించబడుతుంది ఆ మండలంలోని రాష్ట్ర వ్యాప్తంగాని విద్యా సంస్థలకు కూడా ఇది వర్తిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు

విద్యార్థుల సంపాదించడానికి సంబంధించిన పరీక్షకు హాజరైన విద్యా సంవత్సరంతో సహా వరుసగా అంతకు ముందు నాలుగేళ్ళపాటు ఒకే సానిక ప్రాంతంలోని విద్యా సంస్థలలో చదివిన అభ్యర్థిని, ఆ ప్రాంతపు స్థానిక అభ్యర్థిగా పరిగణిస్తారు

ముందు ప్రసావించినట్లు వరుసగా నాలుగు విద్యా సంవత్సరాలపాటు పూర్తిగా కాని కొంత భాగం కాని ఏ విద్యా సంస్థలోను చదవని అభ్యర్థుల విషయంలో, అర్హత సంపాదించే పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్ళపాటు అభ్యర్థి ఏ స్థానిక ప్రాంతంలో నివసిస్తే ఆ స్థానిక ప్రాంతం అభ్యర్థిగా ఆయనను పరిగణిస్తారు.

ప్రవేశాలను క్రమబద్ధం చేయడానికిగాను రాష్ట్రంలోని యూనివర్సిటీలను విద్యా సంస్థలను రెండు వర్గాలుగా విభజించారు 1 రాష్ట్ర వ్యాప్తం కాని యూనివర్సిటీలు, విద్యా సంస్థలు. 2) రాష్ట్ర వ్యాప్త విశ్వ విద్యాలయాలు విద్యా సంస్థలు.

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, ఉత్తర్వు షెడ్యూలులో పేర్కొన్న నాలుగు విద్యాసంస్థలు రెండవ వర్గం కిందకు వస్తాయి రాష్ట్రంలోని మిగిలిన అన్ని యూనివర్సిటీలు విద్యా సంస్థలు మొదటి వర్గం క్రిందకు వస్తాయి. షెడ్యూలులో పేర్కొన్న నాలుగు విద్యా సంస్థలు ఇవి:- హైదరాబాద్‌లోని వ్యాయామ విద్యా కళాశాల హైదరాబాద్‌లోని నర్సింగ్ కళాశాల, హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కాలేజీలోని దంత వైద్య విభాగం, హైదరాబాద్‌లోని నిజామ్ తిబ్బీ కళాశాల

రాష్ట్రవ్యాపంగానివిద్యాసంస్థలు, యూనివర్సిటీలవిషయంలో ఇతరరాష్ట్రాలకు చెందిన అభ్యర్థులకు సీట్లను రిజర్వుచేసిన తరువాత మిగిలే 85 శాతం సీట్లలోను ఆంధ్రా యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతాలకు చెందిన స్థానిక అభ్యర్థులకు 42.86.22 నిష్పత్తిలో ఆయా విద్యాతర గతులవారీగా సీట్లు రిజర్వుచేస్తారని ముఖ్యమంత్రి చెప్పారు ఈ ప్రాంతాల జనాభాను బట్టి యీ నిష్పత్తి నిర్ణయిస్తారు

మహిళలు, సాంఘికంగాను విద్యారంగంలోను వెనుకబడినవర్గాలు షెడ్యూలు కులాలు, తరగతులకు ప్రవేశాల విషయంలో ఉన్న రిజర్వేషను వేటికి యీ ఉత్తర్వు అమలువల్ల భంగం కలగలేదని స్పష్టమౌతున్నదని ముఖ్యమంత్రి అన్నారు

స్థానిక అభ్యర్థి నిర్వచనంపట్ల శ్రీమతి ఈశ్వరీబాయి అసంతృప్తి ప్రకటించారు. ఉత్తర్వులో పేర్కొన్న నాలుగేళ్ళకాలాన్ని పెంచి భాగుంటుందని సూచించారు

ఎవరూ ప్రాంతీయ విభేదాలను సృష్టించడం లేదని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నారు.

రాష్ట్ర విచ్ఛిత్తికి యీ ఉత్తర్వు నాంది అని శ్రీ ఎ శ్రీరాములు అన్నారు. ఉత్తర్వు అమలు కల్లోల పరిస్థితికి తీవ్ర పరిణామాలకు దారి తీయగలదని శ్రీ సి.వి కె రావు హెచ్చరించారు శ్రీయుతులు రంగదాస్, జనార్దనరెడ్డి, వెంకటరత్నం ప్రభృతులు కూడా ప్రసంగించారు.

కౌన్సిల్‌లో ప్రకటన

విధాన పరిషత్తులోకూడా ముఖ్యమంత్రి ఇదే విధమైన ప్రకటనచేసారు ప్రవేశాల విషయంలో ఎవరికీ అన్యాయం జరుగనివ్వబోమని పునరుద్ఘాటించారు

కాకతీయ గుంటూరు పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాలను యూనివర్సిటీలుగా మార్చగలమని ఆయన ప్రకటించారు

ఈ అంశంపై మేధావులు విద్యార్థులతో తాను చర్చలు జరిపానని వారు సంతృప్తి వ్యక్తపరిచారని ముఖ్యమంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి హామీపట్ల శ్రీ వి. పి. రామవాదారి సంతృప్తి వ్యక్తపరిచారు ప్రజలందరికీ విద్యాసౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం ఎంత సొమ్ము అయినా ఖర్చుచేయాలని శ్రీ వి. వి కృష్ణారావు అన్నారు

శ్రీ కె ఎల్ మహేంద్ర, పి రామలింగం కూడా ప్రసంగించారు

రైతులకు గిట్టుబాటు ధరల నిర్ణయం

విధానసభలో అనధికార తీర్మానంపై చర్చ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 5

రైతులకు లాభసాటి ధర లభించేలా ప్రతి పంటకు ధరను నిర్ణయించాలని, పరిశ్రమకు కనీసం ఒకటి అయినా గోదామును నిర్మించాలని ఈ గోదాములలో ధాన్యాన్ని నిలువచేసే రైతులకు వారిధరలో సగం తక్షణమే చెల్లించే ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరే అనధికార తీర్మానాన్ని నేడు విధాన సభ అసంపూర్తిగా చర్చించింది

శ్రీ ఎం నాగిరెడ్డి కమ్యూ ప్రతిపాదించిన ఈ తీర్మానం రసాయనిక ఎరువులు వ్యవసాయ పరికరాలు రైతులకు అవసరమైన ఇతరసామగ్రి రైతులకు కంట్రోలు ధరలకు ఇప్పించాలని పయిచేటు వర్తకవ్యాపారస్తుల నుండి రైతులను రక్షించే నిమిత్తం వివిధ బ్యాంకులు సహకారసంస్థల ద్వారా వారికి రుణాలు ఇప్పించాలని కూడా ఈ తీర్మానం కోరుతున్నది

ఈ తీర్మాన పై శ్రీ నాగిరెడ్డి మాటాడుతూ కార్పొరేషన్ ఎరువుల సరఫరా పద్ధతి అనీతికి దారితీస్తున్నదని కాబట్టి ఒక్కొక్కరికి 25 రూపాయలచొప్పున గ్రామాధికార్లు అడుగుతున్నారని ఆయన ఆరోపించారు ప్రభుత్వం మార్కెట్‌లో ప్రవేశించి రైతులనుండి నేరుగా ధాన్యాన్ని కొనాలని ఆయన కోరారు.

సి హెచ్ పరశురామనాయుడు (ఎ పి పి డి) వ్యవసాయ పరిశోధనా శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయదారుల జీవన పరిస్థితులు బాగు చేయాలని వారి అవసరాలను పూరిచేయాలని, పంటలపై వచ్చే ఆదాయాన్ని శాస్త్రీయంగా నుదింపు చేయాలని కోరారు

కె రంగదాస్ (పి ఎస్ పి) మాట్లాడుతూ తాలూకా కేంద్రాలలో గోదాము సౌకర్యాలను కల్పించాలని ఖరీఫ్ పంట కాలంలో ప్రభుత్వం రైతులకు వలసినంతగా ఎరువులను సరఫరా చేయలేకపోయిందని, రబీ పంటకయినా వారికి తగినంతగా ఎరువుల సరఫరా చేయాలని కోరారు

పి జనార్దనరెడ్డి (పి ఎస్) రైతులు పండించే పంటలపైన తప్ప వారికి అవసరమైన ఎరువుల ధరలపై ప్రభుత్వానికి ఎందుకు కంట్రోలు లేదని అడిగారు పెరిగిన ఎరువుల ధరల నిష్పత్తిలో ఆహార ధాన్యాల ధరలను పెంచలేదని ఆయన అన్నారు.

జి సెదయ్య (కాం) వ్యవసాయ కూలీలకు దయ్యం కీలో రూపాయి ముప్పది పైసల చొప్పున సరఫరా చేయాలనికోరారు

శ్రీమతి విజయ రామానుజం (కాం) రైతులు పండించే పంటకు లాభసాటి ధరను నిర్ణయించాలని కోరారు సరసమైన ధరలలో రైతులకు ఎరువులను క్రిమినాశకాలను సరఫరా చేయాలని ఆమె అన్నారు.

కె రామచంద్రరావు (ఇం) రైతులకు గోదాము సౌకర్యాలను, రుణసౌకర్యాలను కల్పించాలని అన్నారు.

ఎన్ నారాయణరెడ్డి (కాం) అవాంతరాలు నుండి రైతులను రక్షించడానికి పంటల బీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలని అన్నారు

వి నాగేశ్వరరావు (కాం) మధ్యవర్తుల దోపిడినుండి రైతులను కాపాడటానికి భారీ ఉత్పత్తులను ప్రభుత్వం నేరుగా కొనాలని అన్నారు.

ఎం. వెంకటరత్నం నాయుడు (ఇం) రైతులకు గిట్టుబాటు ధరలు ఇప్పించడానికి వినియోగదారులకు సరసమైన ధరలలో ఆహార ధాన్యాలను ఇప్పించడానికి గాను ఒక కమిటిని వేయాలని కోరారు.

సి. వి. కె రావు (ఇం) ప్రభుత్వ విధానాలు మధ్య దళారీలు దోపిడి చేయడానికి వ్యవసాయదారులకు నిష్ఠురారిగా ఉన్నవని అన్నారు

వైద్యులసలహాను కాదని నిక్సన్ పర్యటన

కీలిస్కెన్, జూలై 5 (యు పి ఐ)

ప్రెసిడెంట్ నిక్సన్ కాలిఫోర్నియా ఒక చోట రక్తం గడ్డకట్టి ఉన్నప్పటికీ వైద్యుల సలహాను సైతం పాటించకుండా ఆయన గత వారంలో పశ్చిమాసియా పర్యటనకు వెళ్ళారని వైట్ హౌస్ అధికారి ఒకరు గత రాత్రి చెప్పారు

నిక్సన్ పశ్చిమాసియాకు వెడుతూ దారిలో ఆస్ట్రియాలో ఆగినప్పుడు, అప్పటి పరిస్థితి దృష్ట్యా తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చు కాబట్టి పయాణం విరమించుకోవాలని వైట్ హౌస్ ప్రధాన వైద్యుడు డాక్టర్ వాల్టర్ కాచ్ గట్టిగా చెప్పారు కాని పశ్చిమాసియాలోని ఐదు దేశాలు సందర్శించడం చాలా ముఖ్యావసరమనీ, తాను వెళ్ళక తప్పదని ప్రెసిడెంట్ అన్నారని డాక్టర్ కాచ్ తెలిపారు

నిక్సన్ ఇప్పుడు కులాసాగా ఉన్నారనీ, సోవియట్ యూనియన్ సందర్శనకు బ్రెజ్నేవ్ దానికి పూర్వమే అయన కాలు జబ్బు పూర్తిగా నయమైందని డాక్టర్ కాచ్ చెప్పారు.

ఉర్దూ అభివృద్ధిపై నెలలోగా నివేదిక

కేంద్ర సమాచారమంత్రి గుజ్రాల్ ప్రకటన

శ్రీనగర్, జూలై 5 (పిటిఐ)

ఉర్దూ భాషాభివృద్ధికి చర్యలపై కమిటీ నివేదిక ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి అందుతుందని కేంద్ర సమాచార పసార శాఖ మంత్రి శ్రీ ఐ కె గుజ్రాల్ నేడిక్కడ చెప్పారు.

కమిటీ నివేదిక మూడు నాలుగు రోజులలోనే తయారుకావలసి యున్నదని ఆయన అన్నారు

శ్రీ గుజ్రాల్ పత్రికా పనివిధులతో ఇష్టాగోష్ఠి సమావేశంలో మాటాడుతూ నివేదిక తయారుచేయడంలో కొంత జాప్యం ఏర్పడినప్పటికి ఈవరకే వివిధ రాష్ట్రాలలో ఉర్దూ భాషాభివృద్ధికి తగు సూచనలు చేసిందని అన్నారు

కమిటీ ప్రయత్నాల ఫలితంగానే ఉత్తరప్రదేశ్‌లోని పాఠశాలల్లో ఉర్దూ టీచర్ల నియామకానికి ఏర్పాటు జరుగుతున్నాయని ఆయన అన్నారు అదేరీతిగా ఆంధ్రప్రదేశ్, పంజాబ్, ఢిల్లీలోకూడా ఉర్దూకు తగు ప్రాముఖ్యత లభిస్తుందని ఆయన అన్నారు

ఇరిగేషన్ పద్దుల ప్రతిపాదన

(1వ పేజీ తరువాయి)

1974 మార్చి ఆఖరు వరకు అయిన మొత్తం వ్యయం 69 కోట్ల 56 లక్షలు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద 1976 జూన్‌లోగా 1,20,229 ఎకరాలకు అదనంగా నీటి సౌకర్యం కల్పించవలసి ఉన్నందున, కేంద్ర ప్రభుత్వాన్ని 10 కోట్ల రూపాయల అదనపు మొత్తం కోసం అడిగామని. కేంద్రంనుండి సమాధానం రావలసి ఉందనీ ముఖ్యమంత్రి చెప్పారు.

ముఖ్యమైన అంశాలకు సంబంధించినంతవరకు, నాగార్జునసాగరు డాము నిర్మాణపు పని దాదాపు పూర్తయింది. "స్పిల్వే", "నాన్‌స్పిల్వే" భాగాలలో పూర్తి ఎత్తువరకు డాము తయారయింది డాము పైన రోడు వంతెనకూడా పూర్తి అయింది నాగార్జునసాగరు కాల్వలపని సాగుతున్నది ప్రధాన కుడికాల్వ మొదటి 57 మైళ్ళలోను 1 నుండి 11 వరకుగల బ్రాంచులలో బ్రాంచికాల్వలలోను పంపిణీ కాల్వలలోను నీరు వదలడానికి అవసరమైన పనులన్నీ పూర్తిఅయ్యాయి. ప్రధాన కాల్వ మొత్తం తవ్వకపు పనిలో దాదాపు 70 శాతం పూర్తి అయింది. 15వ నెంబరు బ్రాంచిలో అంగలూరు మేజరు 14వ నెంబరు బ్రాంచిలో పెదుమాళ్ళపల్లి, పేరూరపాడు మైనర్ల పని కొనసాగుతున్నది నాగార్జునసాగరు కుడి కాల్వ కింద 11 లక్షల 74 వేల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించడం లక్ష్యంకాగా ఇప్పటికి 7.58 లక్షల ఎకరాలకు పారుదల సౌకర్యం కల్పించబడిందని ఆయన వివరించారు

1974-75 సంవత్సరం పనుల నిర్వహణలో ఇంతవరకు మిగిలి పోయినవాటిని పూర్తి చేయించడానికి నిర్ణయం తీసుకొన్నట్టు శ్రీ వెంగళరావు పకటించారు

గోదావరి బేసిన్ నిర్మాణం విషయం పస్తావించి ఇప్పటికి పూర్తయినవి కాకుండా మిగతా నిర్మాణాల ఎత్తు పెంచే కార్యక్రమం వచ్చే యేడాది జూన్‌లోగా పూర్తి కాగలదని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు

డ్రైనేజీ పనుల ప్రగతిని ప్రస్తావించి, మొత్తం 22 లక్షల ఎకరాల ఆయకట్టులో ఇంతవరకు 60 శాతానికి డ్రైనేజీ సౌకర్యాలు ఏర్పడినట్లు ఆయన తెలియజేసారు.

1974-75 సంవత్సరం పబ్లిక్ వర్క్సు శాఖ క్రింద వచ్చే చిన్నతరహా నీటి పారుదల పథకాలకు 210 లక్షల రూపాయలు కేటాయించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

జూరాల ప్రాజెక్టు

తెలంగాణాలో క్షామానికి గురవుతున్న మహబూబ్‌నగర్ జిల్లాకు ఉపయోగపడే నిమిత్తం కృష్ణాజలాల వివాద ట్రిబ్యునలు 17.84 టి ఎం సి అడుగుల నీరు జూరాల నీటిపారుదల ప్రాజెక్టుకు కేటాయించింది. జూరాల నీటి పారుదల ప్రాజెక్టును కృష్ణా నదిపైన మహబూబ్‌నగర్ జిల్లా, ఆత్మకూరు తాలూకాలోని జూరాల గ్రామవద్ద నిర్మించాలని సంకల్పించబడింది. ఈ ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల, ఆలంపూరు, మక్తల్, ఆత్మకూరు, వనపర్తి, తాలూకాలు మొదలైన ఎనిమిది ప్రాంతాలలోని 1,05,000 ఎకరాలకు నీరు సరఫరా చేస్తుంది ప్రాజెక్టు ప్రాథమిక దర్యాప్తు జరుగుతున్నది. త్వరలోనే పూర్తికాగలదని ఆశిస్తున్నాం.

గొట్టపు బావుల త్రవ్వకం కోసం ఈ యేడాది 10 లక్షల రూపాయలు కేటాయించారు

భూగర్భ జలాల సర్వే డ్రిల్లింగ్, పరిశోధనలకు సంబంధించిన సత్వర కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ప్రభుత్వం సంకల్పించింది.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిర్మాణాలు సంస్థ ఇంతవరకు 7కోట్ల 60 లక్షల విలువ మేరకు కంట్రాక్టులను చేపట్టింది.

నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

నీటిపారుదల సంస్థ

ఈ సంస్థ అధికృత వాటా మూలధనం 10 కోట్లు, వసూలైన పెట్టుబడ

భారత తంతి తపాలా శాఖ

పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్రా సర్కిల్, హైదరాబాద్

కావలెను

దిగువ తెల్పినవిధంగా టైమ్‌స్కేల్ క్లర్కులు/సార్టర్లు/టెలికమ్ అకౌంట్స్ క్లర్కులు కావలెను.

క్రమ సంఖ్య	డివిజన్/యూనిట్ పేరు	రిజిస్టరు జనిస	రిజర్వు చేయబడినవి: షెడ్యూల్డు కులాలు	షెడ్యూల్డు జాతులు	ఎక్స్ సర్వీస్‌మెన్	గత రిక్రూట్‌మెంట్‌లో అనర్హులయిన అభ్యర్థుల సమ్మతి మేరకు	అర్హత గల అభ్యర్థుల సంఖ్య
	టైమ్ స్కేల్ క్లర్కులు (పోస్టల్)						
1.	శ్రీకాకుళము	4	2	1	2		
2.	విజయనగరం	-	-	1	-		
3.	విశాఖపట్నం	1	-	-	-		78.98
4.	కాకినాడ	1	-	-	-		70.00
5.	రాజమండ్రి	1	-	-	-		78.52
6	ఏలూరు	7	2	-	-		78.40
7	భీమవరం	3	-	1	-		71.88
8.	మసూలిపట్నం	1	-	-	-		-
9.	విజయవాడ	1	2	1	1		76.66
10	గుంటూరు	1	-	-	-		-
11.	నర్సరావుపేట	1	-	-	-		-
12.	ఒంగోలు	1	-	-	-		-
13.	నెల్లూరు	1	-	-	-		-
14.	తిరుపతి	2	2	2	-		72.27
15.	చిత్తూరు	2	1	-	-		71.66
16.	కడప	1	1	-	-		74.00
17.	అనంతపూర్	1	-	-	-		76.97
18.	హిందూపూర్	2	2	1	-		70.50
19.	కర్నూలు	1	-	-	-		72.67
20.	హైదరాబాదు	2	-	-	-		-
21.	సికింద్రాబాద్	-	-	1	-		-
22.	మహబూబ్‌నగర్	1	-	-	-		74.47
23.	నల్గొండ	2	-	-	-		-
24.	ఆదిలాబాద్	6	1	-	-		70.80
25.	నిజామాబాద్	6	-	2	1		-
26.	కరీంనగర్	2	-	-	1		76.50
27.	ఖమ్మం	-	-	1	-		-
28.	వరంగల్	1	-	-	-		-
	II ఆర్. ఎం. ఎస్. సార్టర్లు						
29.	'ఎజి' డివిజన్ గుంతకల్	9	3	-	-		70.65
30.	'పి' డివిజన్ విశాఖపట్నం	11	3	-	1		71.40
31.	'వై' డివిజన్ విజయవాడ	4	2	-	-		71.74
32.	'జడ్' డివిజన్ హైదరాబాదు	2	-	-	-		77.35
33.	ఎం.ఎం.ఎస్. హైదరాబాదు (కంట్రోల్ క్లర్క్స్)	1	-	-	-		75.66
	III టైమ్ స్కేల్ క్లర్క్స్ (ఇంజనీరింగ్)						
34.	ఏలూరు	13	5	3	2		70.60
35.	గుంటూరు	30	4	2	4		74.56
36.	హైదరాబాద్	25	2	2	3		77.29
37.	కర్నూలు	19	2	2	2		72.66
38.	నెల్లూరు	24	3	2	3		72.82
39.	రాజమండ్రి	20	3	2	3		72.17
40	సికింద్రాబాద్	18	3	2	2		76.80
41.	విజయవాడ	16	3	2	2		71.17
42.	విశాఖపట్నం	27	4	3	4		70.50
43.	సర్కిల్ టెలిస్టోర్స్ డిపో, సికింద్రాబాద్	1	-	-	-		75.14
	***** IV టైమ్ స్కేల్ క్లర్క్ (టెలిగ్రాఫిక్ ట్రాఫిక్)**						
44.	టెలిగ్రాఫిక్ ట్రాఫిక్	24	6	2	4		75.74
	***** V టైమ్ స్కేల్ క్లర్క్స్ (టెలికమ్ ఎకౌంట్స్)**						
45.	టెలికమ్ ఎకౌంట్స్	6	2	1	1		73.52

*** సర్కిల్ అంతటా ట్రాన్స్‌ఫర్ చేయబడవచ్చును. ఈ సర్కిల్‌లో ఏ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలోనైనా రిజిస్టరైనట్టి అభ్యర్థులు అర్హులు.

గమనిక:- మార్పునుబట్టి ఖాళీలు వుంటాయి.

జీతపు స్కేలు:-

రు. 260-8-300-ఇ బి-8-340-10-360-12-420. ఇ బి-12-480మరియు అనుమతింపబడిన ప్రకారము మామూలు అలవెన్సులు.

వయస్సు:-

1-7-1974వ తేదీనాటికి వయస్సు 18 మరియు 28వ సంవత్సరాల మధ్య వుండాలి. ఉన్నత వయోపరిమితి (1) షెడ్యూలు కులాలు/జాతులకు సంబంధించి 5 సంవత్సరాలు. (2) ఎక్స్‌సర్వీస్‌మెన్ తూర్పుపాకిస్తాన్‌నుండి వలస వచ్చినవారు బర్మా, మరియు సింహళమునుండి త్రిప్పి పంపబడినవారు మరియు గోవా, డామన్, దయ్యి నివాసులు, కెన్యా, ఉగాండా, రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా వగైరాలనుండి వలస వచ్చినవారికి సంబంధించి అమలులోగల నిబంధనల ప్రకారం సడలింపుగలదు.

కనీస విద్యాయోగ్యతలు:-

యూనివర్శిటీ లేదా బోర్డుచే గుర్తింపబడిన మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత.

ఎన్నిక:-

పై పరీక్షలో పొందిన మార్కుల నాధారంగా ఎన్నిక జరుగుతుంది. ఉన్నత అకడమిక్ యోగ్యతలకు బోనస్ మార్కులు ఇవ్వబడును.

శిక్షణ గడువు:-

మూడు నెలల శిక్షణ గడువు. ఈ శిక్షణ గడువులో నెలకు రు. 80/-ఇ స్టయిపండ్ చెల్లించబడును. మొదటి బ్యాచ్‌ను 1974 నవంబర్, 1975 జనవరిలో పిలువబడ వచ్చును.

గమనిక:- అభ్యర్థి తాను ఏయూనిట్‌కు దరఖాస్తు చేస్తున్నాడో ఆయూనిట్‌లోగల ఏ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలోనైనా రిజిస్టరై వుండాలి. ఇంజనీరింగ్ డివిజన్‌ల జూనిస్ డిక్లర్క్‌ను ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలనుండి దృవపర్చుకోవచ్చును.

2. దిగువ వివరాలను తెల్పుతూ తల్లదాగితంపై దరఖాస్తులు "పోస్టు మాస్టర్ జనరల్ కార్యాలయము, ఆంధ్రా సర్కిల్ (రిక్రూట్‌మెంట్ సెక్షన్), హైదరాబాద్-500001"కు 1974 జూలై 22వ తేది సోమవారంలోగా చేరునట్లు పంపాలి.

(1) తండ్రిపేరు (2) పూర్తి పోస్టలు చిరునామా (3) పుట్టిన తేది (థియన్ ఎరాలో) మెట్రిక్యులేషన్ లేదా సమానమైన సర్టిఫికేట్‌లో రికార్డయినట్లుగా (4) షెడ్యూలు కులం లేదా షెడ్యూలు జాతి సభ్యుడైనచో (ఎ) కులము మరియు మతం పేరు (షెడ్యూలు కులాలకు మాత్రమే) (బి) జాతిపేరు (షెడ్యూలు జాతులకు మాత్రమే) (5) ఎక్స్ సర్వీస్‌మెన్ అయితే దృవపర్చబడిన సర్టిఫికేట్ల కాపీతో వివరాలు. 6 విద్యాయోగ్యతలు. మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్షతో పాటుచిస్తూ పరీక్ష పేరు తీసుకొన్న సబ్జక్టులు: పతి సబ్జక్టులోనూ పొందిన మార్కులు, మొత్తం మార్కులు, ఎగ్రిగేట్ మార్కుల శాతము, మరియు యూనివర్శిటీ లేదా బోర్డు పేరు.

గమనిక:- ప్రతి పరీక్షకు దృవపర్చబడిన మార్కులజాబితాను జతపర్చి పంపాలి.

(7) అభ్యర్థి ఏ డివిజను మరియు బ్రాంచీకు (పోస్టల్. ఆర్ఎంఎస్ వగైరా) పరిశీలింపబడాలని అభిలషిస్తున్నాడో ఆ వివరము.

(8) రిజిస్ట్రేషన్ నంబరు మరియు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి పేరు.

(9) అభ్యర్థి సంతకము.

దిగువ డాక్యుమెంట్లను దరఖాస్తుతో జతపర్చాలి.

(1) అవి గనుక మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్షలో చేర్చనిపక్షంలో పుట్టిన తేదీకి సంబంధించి క్రిస్టియన్ ఎరాలో దృవపర్చబడిన డాక్యుమెంటరీ సాక్ష్యం కాపీ (ఎస్ఎస్ఎల్‌సి మొదటి పేజి కాపీ / టి. సి. వగైరాల వంటివి) అభ్యర్థి ఉన్నత అకాడమిక్ యోగ్యతలను కలవున్న పక్షంలో సర్టిఫికేట్ల కాపీలతో ఆయా పరీక్షల మార్కుల జాబితాలను పంపాలి

(2) నిర్ణీత అధికారిచే కుల సర్టిఫికేట్ (షెడ్యూలు కులాలు మరియు షెడ్యూలు జాతుల అభ్యర్థులకు సంబంధించి)

(3) ఎక్స్ సర్వీస్‌మెన్‌కు సంబంధించి డిశ్చార్జి సర్టిఫికేట్.

3. కవరుపై పెద్ద అక్షరాలతో 'గుమాస్తా మరియు సంబంధించిన కేడర్ల రిక్రూట్‌మెంట్‌కు దరఖాస్తు అని పెద్ద అక్షరాలలో పేర్కొనాలి.

గమనిక:- దరఖాస్తు వెంట ఒరిజినల్ సర్టిఫికేట్లను జతపర్చరాదు.

పోస్టుమాస్టర్ జనరల్
ఆంధ్రా సర్కిల్

DAVP 710 (943) 73

ఓ.సి.ఎమ్.వస్త్రాలప్రదర్శన

హైదరాబాద్, జూలై 5

ఓరియంటల్ కార్పెట్ మాన్యుఫాక్చరర్స్ (ఓ.సి.ఎమ్.) సంస్థవారు చలికాలంలో ఉపయోగించే దుస్తులను అమ్మకానికి విడుదల చేసారు.

రిట్జుహోటల్‌లో ఇటీవల విలేకరులసభ జరిగిన సందర్భంగా, ఓ. సి. ఎమ్. వారి నూతన వస్త్రాలను ప్రదర్శించారు. స్త్రీలకు పనికివచ్చే శాలువలతోసహా, వివిధ రకాల టెరిన్, టెరిన్ - వూల్, ట్వీడ్స్ మొదలయిన వస్త్రాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు.

సేల్స్ మేనేజర్ శ్రీవి ఎమ్.సెస్సారియో ఈ సందర్భంగా పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తమసంస్థ, అధునాతనమైన వస్త్రాల ఉత్పత్తికి పనికివచ్చే 52 లక్షల రూపాయల నూతన యంత్రాలను తెప్పించినట్లు తెలియజేసారు.

పెరుగులో గుండె జబ్బుల నిరోధకశక్తి

న్యూఢిల్లీ, జూలై 5 (పి.టి.ఐ)

పెరుగు ఆరోగ్యానికి మంచిదనే మన పూర్వీకుల మాటను ఆధునికాలో, అమెరికాలో నిర్వహించిన వైద్య పరిశోధనలు ధృవీకరించాయి.

పెరుగులో ఉండే ఒకానొక పదార్థం గుండెపోటు రాకుండా నిరోధిస్తుందని "న్యూయార్క్ టైమ్స్" పత్రిక ప్రకటించిన వైద్య పరిశోధనా ఫలితాలు తెలుపుతున్నాయి. హృదయకోశం రక్తనాళాలలో రక్తప్రసారానికి అవరోధం కలిగించే శక్తి కల కొవెస్టరాల్ అనే పదార్థం రక్తంలో ఉంటుంది ఆ కొవెస్టరాల్ రక్తంలో ఎక్కువ కాకుండా పెరుగులోని పదార్థం నివారిస్తుంది అపదార్థాన్ని నిరపాయకరమైనదిగా ఇప్పుడు ప్రయోగాలు జరుగుతున్నాయి

ఈ విషయాన్ని ఆధికారికంగా వెల్లడించిన వైద్య పరిశోధనాసంస్థకు చెందిన డాక్టర్ అనీస్ స్పెరిస్ సమన్వయంగా నిర్వహించిన పరిశోధనలో మాసాయ్ తెగవారిపై జరిపిన పరిశోధనలో ప్రధానంగా కనుగొన్నారు.

ఈ పరిశోధనా కార్యక్రమాన్ని అమెరికాలోని బ్రాండెర్‌బిల్ట్ విశ్వవిద్యాలయంలో కొనసాగిస్తున్నారు. పన్నెండు మంది ఆమెరికన్లు తమ మామూలు ఆహారంతోపాటు రోజుకు రెండు లీటర్ల పెరుగు తాగుతున్నారు

పరిశోధన ఇంకా కొనసాగుతూనే ఉందనీ, అయినప్పటికీ పెరుగు తాగుతున్న అమెరికన్ల రక్తంలో కొవెస్టరాల్‌స్థాయి ఇదివరకే తగ్గినదనీ, మాసాయ్ తెగవారిలో సైతం ఇదేవిధంగా తగ్గినదని పరిశోధనా కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్న ప్రొఫెసర్ జార్జి చెప్పారు

మాసాయ్ తెగవారి ఆహారంలోమాంసం, కొవ్వు పదార్థాలు అధికంగా ఉన్నప్పటికీ, వారికి గుండెజబ్బులు బొత్తిగా లేవు పెరుగు వారి ఆహారంలో భాగంగా ఉండడం అందుకు కారణం.

ప్రొఫెసర్ జార్జి, ఆధికారిక వైద్య పరిశోధనాసంస్థకు చెందిన డాక్టర్ అనీస్ స్పెరిస్ సమన్వయంగా నిర్వహించిన పరిశోధనలో మాసాయ్ తెగవారికి మామూలు ఆహారంతో పాటు అడిగినంత పెరుగు ఇచ్చారు తత్ఫలితంగా పురుషుల రక్తంలో కొవెస్టరాల్ స్థాయి తగ్గిపోయింది ఎక్కువ పెరుగు తాగినవారిలో కొవెస్టరాల్ శాతం మరింత తగ్గింది.

రాష్ట్రప్రభుత్వానికి చిన్న పత్రికల సంఘం విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 5

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అడ్వర్‌టైజ్‌మెంట్లలో అరవైశాతాన్ని చిన్న పత్రికలకు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ చిన్న పత్రికల సంఘం విజ్ఞప్తి చేసింది.

స్థానిక ప్రజలకు సమాచారాన్ని తెలియజేయడం కోసం ఇచ్చే అడ్వర్‌టైజ్‌మెంట్లను ప్రాంతీయపత్రికలకూ, స్థానిక పత్రికలకూ ఇవ్వవలసిందిగా పంచాయత్‌రాజ్ సంస్థలను, స్థానిక సంస్థలను ఆదేశించాలని కూడా ఈ సంఘం కోరింది.

చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. రామకృష్ణ నాయక్‌తో ఒక ప్రతినిధి వర్గం ఇటీవల ముఖ్యమంత్రిని కలుసుకొని ఇందుకు సంబంధించిన ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించింది.

అనధికారికి 'రైలుసేవన్'

షోలాపూర్, జూలై 5 (పి టి ఐ)

టిక్కెట్‌లేని ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా రైలుసేవన్ ఉంటుందా?

కాన్పూర్ సమీపాన జైహింగ్ అనే చోట అట్టి స్టేషన్ ఉందని రైల్వేల స్వల్పకాల సహాయక స్థాయి సంఘం అధ్యక్షుడు శ్రీ తులసీదాస్ జాదవ్ మొన్న ఇక్కడ విలేకరులతో అన్నారు.

టిక్కెట్‌లేని ప్రయాణికులు తమ సౌకర్యార్థం జైహింగ్‌వద్ద గొలుసులాగి పతి చెయిన్‌ను ఆపడంద్వారా, అక్కడి అనధికారికంగా స్టేషన్ ఏర్పడిందని ఆయన చెప్పారు. గొలుసు లాగడం లేదా వెదరిపుల్లద్వారా చెయిన్‌ను బలవంతంగా ఆపడం చాలాచోట్ల జరుగుతున్నదని శ్రీజాదవ్ చెప్పారు.

టిక్కెట్‌లేని ప్రయాణికులమూలంగా రైల్వేలకు సాలీనా ఇరవైకోట్ల రూపాయల ఆదాయం తగ్గిపోతున్నదని ఆయన తెలిపారు.

నాగావిద్రోహుల దాడి: 11 మందికి గాయాలు

ఇంఫాల్, జూలై 5 (పి.టి.ఐ)

ఇక్కడికి దాదాపు 80 కిలో మీటర్ల దూరంలోకల ఇంఫాల్ దిమాపూర్‌రోడ్‌పై మారిమ్‌ఖునే గ్రామ వలంటీర్ సిబ్బంది శిబిరం మీద నాగా విద్రోహుల ముఠా ఆటోమెటిక్ ఆయుధాలతో నిన్న దాడి చేసింది.

తుపాకులతో స్వల్పకాలం పోరాడిన పిమ్మట నాగా విద్రోహులు ఈ శిబిరం నుండి ఏడు సర్విస్ రైఫిళ్ళను పట్టుకొని వెళ్ళారు. గ్రామ వలంటీర్ దళం సభ్యులు పదకొండు మంది తుపాకి గుండ్లవల్ల తీవ్రంగా గాయపడినారు. వారిని ఆస్పత్రికి చికిత్స నిమిత్తం చేర్చారు. ఆ ప్రాంతానికి సాయుధ సిబ్బందిని పంపారు. ఈ సంఘటన వివరాలు ఇంకా అందవలసి ఉన్నది.

ప్రభుత్వ కార్యాలయాల పనివేళల మార్పు యోచనలేదని ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 5

రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు పనిచేసే వేళలను మార్చే ప్రతిపాదన ఏదీలేదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, నేడు రాష్ట్ర విధానసభలో చెప్పారు.

శ్రీయుతులు ఎ. శ్రీరాములు, సి.వి.కె. రావు, ఎన్. శ్రీనివాసులురెడ్డి, డి. వెంకటేశం, అడిగిన అనుబంధ ప్రశ్నల పరంపరకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి అలా చెప్పారు. ఆఫీసు వేళల మార్పును గూర్చి యోచించవలసిన అవసరంలేదని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

ఉదయం 10-30 నుండి సాయంత్రం 5 గంటలవరకు ఉన్న ప్రస్తుత ఆఫీసు వేళలను ఉదయం 11 నుండి సాయంత్రం 5 గంటలవరకు ఉండేవిధంగా మార్పు చేస్తే ఉద్యోగులు సమర్థవంతంగా పనిచేయగలరని సభ్యులు వాదించారు ఉద్యోగులు ఇప్పటికే చాలా తక్కువ పనిచేస్తున్నారని పలువురు విమర్శించారు వస్తున్నారని ముఖ్యమంత్రిఅన్నారు.ఉద్యోగులనుకష్టపడి పనిచేయమని చెప్పండిఅనిశ్రీ ఎ శ్రీ రాములుతోఅన్నారు దీనిపట్ల శ్రీ శ్రీరాములుఅభ్యంతరం చెప్పారు. ముఖ్యమంత్రి అందరినీ కలిపి అంటున్నారు. అలా అనడంవల్ల పరోక్షంగా తమ వైఫల్యాన్ని ముఖ్యమంత్రి అంగీకరిస్తున్నారని శ్రీ శ్రీ రాములు అన్నారు.

ఉద్యోగులలో పనిపట్ల శ్రద్ధ, ఉత్సాహం ఉండాలి కాని పని వేళలు ప్రధానం కాదని ముఖ్యమంత్రి అన్నారు. కొందరు కాలం వృధాచేస్తున్నారనే, కొందరు సాయంతం బాగా పొద్దుపోయేవరకు పని చేస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

ఉన్నతాధికారులు ఆఫీసులకు ఆలస్యంగా వస్తున్నారనే ఆరోపణను ఖండిస్తూ చీఫ్ సెక్రటరీతోసహా ఉన్నతాధికారులందరూ మీటింగులు లేదా ఇతర అధికారపనిమీద తప్ప ఆఫీసులకు సకాలంలోనే వస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

అధికారులను విమర్శిస్తూ పెకింగ్‌లో పోస్టర్లు

పెకింగ్, జూలై 5 (రాయిటర్)

హ్యూనన్ రాష్ట్రంలో సీనియర్ అధికారిని విమర్శిస్తూ పెకింగ్‌లో నిన్న వాల్ పోస్టర్లు కనిపించాయి. స్థానిక సమస్యలపై వాల్‌పోస్టర్లు ఆతికించరాదనే నిషేధాన్ని ఉల్లంఘిస్తూ మావో జన్మస్థలానికి చెందిన కార్మికులు యీ పోస్టర్లను అతికించారు.

ప్రపంచ వ్యాప్తంగా ఎరువుల కొరత ఇప్పట్లో తీరని సూచన

న్యూఢిల్లీ, జూలై 5 (పిటిఐ)

నత్రజని ఎరువులకు, పొస్ఫేట్, పొటాష్ ఎరువులకు ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు ఏర్పడిఉన్న కొరత ఇప్పట్లో తొలగేఅవకాశాలులేవు. అంతేకాక రానున్న రెండేళ్ళలో కొరత మరింతతీవ్రం కావచ్చు కూడా. ప్రస్తుత ఉత్పాదకశక్తి, త్వరలో చేకూరే అదనపు ఉత్పాదకశక్తి ఆధారంగా తయారుచేసిన నివేదిక పైవిధంగా తెలుపుతున్నది.

ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ అయిన ఆహార, వ్యవసాయసంస్థకు చెందిన ఎరువుల కమిషన్ ఆ నివేదికను పరిశీలిస్తున్నది. కమిషన్ సమావేశాలు రోమ్‌లో జరుగుతున్నవి.

ఎరువుల ఉత్పత్తి, అవసరాలకుమధ్య ఉండే వ్యత్యాసం స్వల్పకాలిక వ్యవధిలో పూడదనీ, ఉత్పత్తిహెచ్చింపునకు అమలు జరుగుతున్న పథకాలుకాక అదనపు ఉత్పాదకశక్తి 1977 సంవత్సరంలోగా లభించే సూచనలులేవని నివేదికలోపేర్కొన్నారు

వినియోగదారులు ఎరువులనుపొదుపుగా వాడుకోవడం వినా మరోమార్గంలేదు. ఎరువులకొరతవల్ల అధికంగాదిగుమతిచేసుకునే వర్ధమానదేశాలు ఇతర దేశాల కన్న ఎక్కువ ఇబ్బంది పడతాయని ఆ నివేదికలో పేర్కొన్నారు.

ఇథియోపియాలో నాయకుల అరెస్టు

అడిస్‌అబాబా జూలై 5 (ఎ.ఎఫ్.పి.)

సైనిక దళాల మండలి కోరిన మేరకు కొందరు నాయకుల అరెస్టుకు రాజు హెయిలీ సెలాసీ అంగీకరించినట్టు ఇథియోపియా రేడియో ప్రకటించినది.

'ఐ. ఎన్. ఎస్. సుభాస్' నామకరణోత్సవం

కలకత్తా, జూలై 5 (పి.టి.ఐ)

భారత నౌకాదళం తూర్పుమండల ఆధిపత్యంలోని "ఐ. ఎన్ ఎస్. హుగ్లీ" అనే పేరుకల తీరసావరానికి "ఐ. ఎన్. ఎస్. సుభాస్"గా నేడు ఇక్కడ నామకరణం జరిగింది.

81 సంవత్సరాల క్రితం సరిగా ఇదే రోజున సింగపూర్‌నుండి నేతాజీ సుభాస్ చంద్రబోస్ "ఢిల్లీ ఢిల్లీ" అని పిలుపు ఇచ్చారు.

నామకరణోత్సవంసందర్భంగా పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ఎ. ఎల్. డియాస్ సైనికవందనం స్వీకరించారు కొత్త పేరును సూచించే చిహ్నాన్ని శ్రీమతి డియాస్ ఆవిష్కరించారు.

కాలేజీటీచర్లకు కొత్త స్కేళ్లపై ప్రభుత్వ బుఖరిపట్ల కౌన్సిల్ నిరసన

పి. భుజంగరావు వాకౌట్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 5

యూనివర్శిటీ గ్రాంట్ల సంఘం సిఫార్సు చేసిన కొత్త వేతన స్కేళ్లను కాలేజీ టీచర్లకు వర్తింప చేయగలమని ముఖ్యమంత్రి హామీ ఇవ్వలేక పోయినందుకు నిరసనగా ఉపాధ్యాయుల ప్రతినిధి శ్రీ పి. భుజంగరావు నేడు రాష్ట్రవిధాన పరిషత్తు సమావేశం నుండి వాకౌట్ చేశారు.

శ్రీ భుజంగరావు అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు సమాధానమిస్తూ ప్రభుత్వం కేంద్రం నుండి, స్పష్టీకరణకోసం ఎదురుచూస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొత్తస్కేళ్లను అమలు పరచలేక పోయిందని చెప్పారు కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టీకరణ చేసే కాలేజీ టీచర్లకు కొత్తస్కేళ్లు ఇచ్చేవిషయం రాష్ట్ర ప్రభుత్వం యోచించగలదని విద్యామంత్రి అన్నారు.

"ముఖ్యమంత్రి లోగడ ఒక సందర్భంలో యూనివర్శిటీ గ్రాంట్ల సంఘం సిఫార్సులను అమలు పరచదని ఖండితంగా చెప్పారు విద్యామంత్రి కేంద్రి మేడో స్పష్టీకరణ చేస్తే ఆలోచిస్తామంటున్నారు. ముఖ్యమంత్రి సభలో ఉన్నారు కాబట్టి ఆయన ఈ విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వాలి" అని శ్రీ భుజంగరావు శ్రీ పి. రామబ్రహ్మం పదేపదే కోరారు,

ముఖ్యమంత్రి మౌనంగా ఉండడం చూసి "ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని బలవంతం చేయడానికి వీల్లేకని" సభాధ్యక్షుడు అన్నారు.

కాలేజీటీచర్లకు కొత్తస్కేళ్ల అమలు పరచే విషయంలో ముఖ్యమంత్రి హామీ ఇవ్వనందుకు నిరసనగా శ్రీ భుజంగరావు వాకౌట్ చేశారు.

ఇల్లెందు సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికలు

ఇల్లెందు, జూలై 5

ఖమ్మంజిల్లా ఇల్లెందు తాలూకా సహకార అర్బన్‌బ్యాంకు నూతన పాలకవర్గం ఎన్నికలు ఇటీవల జూనియర్ కాలేజీలో జరిగినవి. ఈ దిగువ పేర్కొన్నవారిని ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులుశ్రీ కస్తూరిలక్ష్మీనరసింహం, ఉపాధ్యక్షులు శ్రీ అమృతలాల్, కోశాధికారి శ్రీ డి. రఘుపతి. డైరెక్టరు శ్రీ జి లక్ష్మీనారాయణ, శ్రీ గ్యాజంగి భూమయ్య శ్రీ యం. పార్థసారథి, శ్రీవి. లింగమూర్తి, కొత్త కార్యవర్గం మూడు సంవత్సరములు అధికారంలో ఉంటుంది. శ్రీ యం. రామకృష్ణారావు ఎన్నికలు నిర్వహించారు.

వనపర్తిలో డిగ్రీకాలేజీ

వనపర్తి, జూలై 5

వనపర్తిలో ప్రైవేటు యాజమాన్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీకాలేజీ నిర్వహణకు ప్రభుత్వం అనుమతించినదనివనపర్తి విద్యాసమితి కార్యదర్శి శ్రీ ఎమ్. కృష్ణయ్య తెలియజేశారు.

కాలేజీ నిర్వహణకు అవసరమగు తరగతులు ఇతర సౌకర్యాలను విద్యాసమితి ఏర్పాటుచేసింది.

కాలేజీ పారంభ తేదీ ఇత్యాది వివరాలను త్వరలో ప్రకటిస్తారు.

ఉస్మానియా మెట్రిక్ పరీక్ష కొనసాగించాలి

విద్యామంత్రికి వరంగల్ విద్యార్థుల విజ్ఞప్తి

వరంగల్, జూలై 5

ఉస్మానియా మెట్రిక్ పరీక్ష రద్దుచేయాలన్న సంకల్పాన్ని విరమించుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావుకు వరంగల్ జిల్లా జూనియర్ కళాశాలలు హెస్కూళ్ళ విద్యార్థి కార్యాచరణ సమితి విజ్ఞప్తి చేసింది. సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. వి. ఎస్ అర్ కె. ప్రసాద్ సమర్పించిన మెమొరాండంలో ఇంకా ఇలా వివరించారు

ఆంధ్ర ప్రాంతంలో ఆంధ్రా యూనివర్సిటీ వారు నిర్వహించుచున్న ఆంధ్రా మెట్రిక్ పరీక్షకు ఏ విద్యార్థులులేకున్నను స్త్రీ, పురుషులు అర్హులు కాని తెలంగాణాలో మాత్రం, ఒకే ఒక యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించే మెట్రిక్ పరీక్షకు పురుషులు తప్పనిసరిగా ఏడవ తరగతి ఉత్తీర్ణులై నవారికే ఉర్దూ ఇండక్షము, పరీక్షా కేంద్రములు కేవలము హైదరాబాదులోనే ఉండడము తెలంగాణా ప్రాంతీయులకు ఇబ్బందికరంగా ఉన్నాయి.

పెద్ద బాలికలు, ఇంగ్లీషు బోధినులు చదివి స్వయం కృషితో విజ్ఞానాన్ని సముపార్జించిన పెద్దలనేకులు ఉస్మానియా మెట్రిక్ పరీక్షకు కూర్చొనే అవకాశములేక పక్షపాతము వారిచే నిర్వహించే ఏడవ తరగతి, కామన్ పరీక్షకు కూర్చుందామన్నను ఏవ తరగతి సర్టిఫికెటు అడ్డుపడడమువలన ఇబ్బంది పడుతున్నారు ఆంధ్ర ప్రాంతములో నేరుగా ఏ సర్టిఫికెటు లేకుండా ఆంధ్ర మెట్రిక్‌కు అవకాశము యుండగా ఇచ్చట తెలంగాణా వారికి కనీసము ఈ అవకాశము కూడా లేకపోవడము విచారకరం.

సమర్థవంతంగా సస్యరక్షణ కార్యక్రమాలు

అసెంబ్లీలో ఎం నారాయణరెడ్డి అనధికారబిల్లు ప్రతిపాదన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 5

సస్యరక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు పరచడానికి అవకాశం కల్పించే అనాధికారబిల్లును ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎం. నారాయణరెడ్డి రాష్ట్ర విధాన సభలో నేడు ప్రతిపాదించారు.

పంటల రాలుబడి సంతృప్తికరంగా ఉండాలన్నా, అధికోత్పత్తి సాధించాలన్నా పైరు తెగుళ్ళను సమర్థవంతంగా నివారించడం ముఖ్యావసరమనీ' తెగులునివారణకు చేపట్టే పథకాలను ఆ ప్రాంతం అంతటా అమలు పరచడం అవసరమనీ బిలుకుజత పరచినలక్ష్యాలు,ఆశయాలవివరణప తంలో పేర్కొన్నారు. అయితే ఆ ప్రాంతంలోని అందరు వ్యవసాయదారుల సమ్మతి పొందడం స్వల్పవ్యవధిలో సాధ్యం కానందున, సస్యరక్షణ కార్యక్రమాలను చట్టబద్ధం చెయ్యడం అవసరమని ఆ పత్రంలో చెప్పారు.

'ఆంధ్రప్రదేశ్' పత్రిక సక్రమంగా ప్రచురణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 5

వచ్చేనెలనుండి 'ఆంధ్ర ప్రదేశ్' మాస పత్రిక సక్రమంగా వెలువడగలదని సమాచార, పౌరసంబంధాల శాఖమంత్రి నేడు రాష్ట్ర విధానసభలో చెప్పారు.

ఇంగ్లీషు, తెలుగు, హిందీ, ఉర్దూ భాషలలోను యీ పత్రిక ప్రచురణ జరుగుతున్నదని శ్రీమతి ఈశ్వరీబాయ్ ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. ఉర్దూ పత్రిక సర్క్యులేషన్ పెంచడానికి కృషి జరుగుతున్నదని కూడా ఆయన చెప్పారు ఇది ప్రభుత్వ వివరాలను, సమాచారాన్ని అధికారికంగా తెలియజేసే పత్రికేనా అని శ్రీ ఎ. శ్రీరాములు అడుగగా "అవును" అని మంత్రి సమాధానం చెప్పారు.

ఈ పత్రిక నెలసరి వ్యయాన్ని గూర్చి సమాచారం తెలుసుకోవాలని పలువురు సభ్యులు ప్రయత్నించగా, ఈ పత్రికను ప్రభుత్వ ముద్రణాలయంలో ప్రచురిస్తున్నందువల్ల సమాచారశాఖ బ్రాంచీలు ఏవీ తెలించడం లేదని మంత్రి చెప్పారు ఒకప్పుడు సమాచార శాఖను నిర్

వి. టి. స్టీ. లిమిటెడ్

తరచుగా మారుతూ పెరిగిపోతున్నందున స్టీ మేము అప్పనిసరిగా సిగిరెట్ల ధరలను మార్చు చేయవలసి వస్తున్నందుకు చింతిస్తున్నాము. మా సిగిరెట్ బ్రాండులన్నింటి పెట్టెల ధరలు దిగువ తెల్పబడినవి

సిగిరెట్లు	10	20.
	రు పైసె	రు. పై
ఇండియా కింగ్స్ ఫిల్టర్ టిప్డ్	—	3–60
ఫిల్టర్ ఎక్స్ టి కింగ్స్	—	5–50
వర్జీనియా ప్లేక్ ఎక్స్ టి కింగ్స్	2–60	5–20
వర్జీనియా ప్లేక్	2–80	4–60
కింగ్స్ మెంథల్ కింగ్స్	—	4–20
కింగ్స్ ఫిల్టర్ కింగ్స్	2–10	4–20
కేప్స్టన్ మీడియం	1–75	—
కింగ్స్ ఫిల్టర్ టిప్డ్	1–65	3–30
వర్జీనియా ప్లేక్ ఫిల్టర్ టిప్డ్	1–40	2–80
సినార్ ఫిల్టర్ కింగ్స్	—	2–60
విస్టల్ ఫిల్టర్ టిప్డ్	1–25	2–50
సింబ్లర్ ఫిల్టర్ టిప్డ్	1–25	2–50
కింగ్స్ నావీ కట్	1–20	—
పిజర్స్	1–03	—
బర్కిలీ	0–98	—
పిమ్లా ఫిల్టర్ టిప్డ్	0–93	1–93
కింగ్స్ వర్జీనియా ఫిల్టర్ టిప్డ్	0–98	—
సినార్ ఫిల్టర్ టిప్డ్	—	1–80
ఎంబసీ	0–80	—
ప్లాజా ఫిల్టర్ టిప్డ్	0–75	—
ప్లేయర్స్ నావీ కట్	0–75	—
హనీక్యూ	0–75	—
కింగ్స్ 99	0–68	—
టిక్స్ ఎలిపే–టి	0–65	—
వైల్డ్ ఆక్టెన్	0–60	—
తేర్స్ స్పెషల్స్	0–50	—
ప్లాజా స్పెషల్	0–50	—
పాసింగ్ షో టిప్డ్	0–50	—
స్టార్	0–50	—
అక్బర్ షా	0–50	—
రెడ్ లాంప్	0–50	—
సావరిన్ గోల్డ్ ఫ్లేక్	0–50	—
బిలిగ్రాస్	0–48	—
పెడ్రో	0–45	—
బాట్	0–48	—
టైగర్	0–48	—
రెడ్ బర్	0–48	—

అమలులో వున్న ప్రదేశాలలో స్థానిక పన్నులను బట్టి ధరలు ఉంటాయి.

ఎయిర్ వేస్ ల రిక్రూట్ మెంట్

ఎలక్ట్రీషియన్ మరియు రాడియో మెకానిక్ (గ్రూప్ I), ఇతర టెక్నికల్ పోస్టులు (గ్రూప్ II) మరియు నాన్-టెక్నికల్ పోస్టులలో (గ్రూప్ III నుండి V వరకు) ఆంధ్రప్రదేశ్ నుండి ఎయిర్ మెన్ ల రిక్రూట్ మెంట్ 9-7-1974వ తేదీ మంగళవారం ఉదయం 8.00 గంటలకు ఎయిర్ ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు ఎయిర్ ఫోర్స్ స్టేషన్ బేగంపేట (రోయిన్ పల్లి సమీపంలో), హైదరాబాదు-500019లో జరుగును.

వయస్సు :– (i) గ్రూప్ II :– 1-6-1952 మరియు 1-6-1958 మధ్య జన్మించిన అభ్యర్థులు (ii) గ్రూప్ II నుండి (v) వరకు 1-1-1955 మరియు 1-6-1958 మధ్య జన్మించిన అభ్యర్థులు.

యోగ్యతలు :– ఎలక్ట్రీషియను గ్రూప్ (i)–రాష్ట్రపాలి టెక్నిక్ నుండి కనీసం II వ తరగతిలో డిప్లొమా లేదా కేంద్ర ప్రభుత్వం దిగువ సబార్డినేట్ సర్వీసులలో రిక్రూట్ మెంట్ కై భారత ప్రభుత్వమునే గుర్తింపబడిన బయట నుండి II వ తరగతి నేషనల్ అప్రెంటిస్ షిప్ కోర్సు సర్టిఫికెట్, డిప్లొమా సర్టిఫికేట్ ఎలక్ట్రికల్ మాత్రమే అయివుండాలి. (ii) రాడార్ మెకానిక్, గ్రూప్ II :– ఎలక్ట్రానిక్స్ ఒక సబ్జెక్టుగా టెలికమ్యూనికేషన్/రేడియో/ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేదా బిటిఎ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రేడియో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ షిప్ ఇంటర్మీడియేట్ పరీక్ష లేదా టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఇండియా) గ్రాడ్యుయేట్ షిప్ ఇంటర్మీడియేట్ పరీక్ష (iii) ఇతర టెక్నికల్ మరియు నాన్ టెక్నికల్ పోస్టులు :– మెట్రిక్ లేదా సమానమైనది. టెక్నికల్ పోస్టులకు ఎలెక్ట్, కెమిస్ట్రీ, మరియు లెక్కలు ముఖ్య సబ్జెక్టులుగాను న్నవి ఇంగ్లీషులో మంచి జ్ఞానము, టైపుపట మరియు మాట్లాడుట అన్ని పోస్టులకు ముఖ్యములై యున్నవి.

కనీస శారీరదార్ఢ్యత :– ఎత్తు :– ఎండ్ పోస్టు :– 165-10 సెం.మీ; బి. ఎ. ఎక్స్/పి 175 సెం.మీ; జి బి 167.64 సెం.మీ మరియు ఇతర పోస్టులకు 152.40 సెం.మీ బరువు :– 47.67 కి.గ్రా రాతి : 76.20 సెం.మీ వ్యాసపిల్చినపుడు 81.28 సెం.మీ దృష్టి, వినుట, మరియు సామాన్య ఆరోగ్యం మామూలు స్థాయిలో వుండాలి. దెవులు గుబిలేకుండా పరిశుభ్రంగా వుండాలి.

సర్వీసు షరతులు మరియు నిబంధనలు :– 6 సంవత్సరాల రిజర్వు సర్వీసుతో 15 సంవత్సరాల రెగ్యులర్ సర్వీసు 55 సంవత్సరాల వయస్సువరకు పొడిగింపబడ్డ తర్వాత

జీతం మరియు అలవెన్సులు :– గ్రూప్ I :– శిక్షణ కాలంలో నెలకు మొత్తం ఎమోల్యుమెంట్లు రు 208/–లు మరియు శిక్షణ తరువాత నెలకు మనూరు రు 280/–నుండి కాలక్రమేణా రు 518/–లకు పెరుగుతుంది.

గ్రూప్ II నుండి V వరకు :– శిక్షణ కాలంలో నెలకు మొత్తం ఎమోల్యుమెంట్లు రు 150/– మరియు రు 158/–ల మధ్య శిక్షణ తరువాత నెలకు రు 175/– మరియు రు 215/–లమధ్య నుండి రు 416/– మరియు రు 488/–లకు పెరుగుతుంది (అలాట్ చేయబడిన ట్రేడు మరియు గ్రూపు నాధారంగా), ఇంతేగాక ఉచిత ఆహారము వసతి, ప్రాంతంలో దుస్తులు మరియు మెడికల్ / అటలు వగైరాలు అనుమతింపబడినవి.

కావలసిన సర్టిఫికేట్లు :– (ఎ)(ఒరిజినల్ విద్యార్హతలు (మెట్రిక్ / ఎస్ ఎస్ సి / హైస్కూల్ ఎస్సి/ఎస్బిఎస్ఎల్సి) సర్టిఫికేట్ మరియు మార్కులిస్టు/మార్కులమెమొరాండం ఒరిజినల్ సర్టిఫికేట్లు మరియు టాస్క్ వర్క్ సర్టిఫికేట్లు అందజేయబడవు. (బి) బిటిఐ అభ్యర్థులకు ఒరిజినల్ డిప్లొమా సర్టిఫికేట్ / నేషనల్ అప్రెంటిస్ సర్టిఫికేట్, లేదా బిటిఎ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రేడియో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ షిప్ ఇంటర్మీడియేట్ పరీక్షలో ఉత్తీర్ణత సర్టిఫికేట్, లేదా టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఇండియా) గ్రాడ్యుయేట్ షిప్ ఇంటర్మీడియేట్ పరీక్షను ఉత్తీర్ణులైనట్లు సర్టిఫికేట్ సి) గత 6 మాసాలలో గజెటెడ్ ఆఫీసర్/హెడ్ మాస్టర్/ప్రిన్సిపాల్ సంతకంతో ఇవ్వబడిన నడవడిక సర్టిఫికేట్. డి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికు చెందిన అభ్యర్థులు దిగువ సర్టిఫికేట్లను దాఖలుచేయాలి (i) తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్‌లో పని చేస్తున్నట్లయితే అమీరుకు కార్యాలయపు/యూనిట్ అధికారిచే సర్టిఫికేట్ (ii) ఆంధ్రప్రదేశ్‌లో శాశ్వతంగా స్థిరనివాసం ఏర్పరచుకుంటే అమీరుకు మొదటితరగతి మేజిస్ట్రేట్ నుండి సర్టిఫికేట్.

గమనిక :– ఒకసారి తిరస్కరింపబడిన అభ్యర్థులు గత తేదీ నుండి మూడు నెలల తరువాత తిరిగి హాజరు కావచ్చును

అభ్యర్థులు కేంద్ర రోజులకు రవాణా, భోజన మరియు నివాస ఏర్పాట్లను వారే స్వయంగా చూచుకోవాలి. వారు తమ వెంట పెన్ను మరియు రైటింగ్ పాడ్ తెచ్చుకోవాలి.

ఆంధ్రభూమి సేవలో [illegible]

[illegible] వైమానికదళాలకు ఛేరండి

Reg. 682(114)/74

రూపాయికి కిలోబియ్యం అమల్జరుపని అభ్యర్థన

రామచంద్రపురం, జూలై 5 (పి.టి.ఐ.)

రాష్ట్రవ్యాప్తంగా పేద కుటుంబాలను తరచి నిర్ణీత ఆదాయవర్గాలు, మధ్యతరగతి వారికి పేదలకు రూపాయికి కిలో చొప్పున బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేయాలని జనసంఘ నాయకుడు విజ్ఞానపరిషత్ సభ్యుడైన డి సూర్యప్రకాశ్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

నిత్యావసర సరుకులను అన్నింటిని సబ్సిడీరేట్లపై విక్రయించేయాలని ఆయన సూచన చేశారు.

వేతనాలు సవరించే కమిషన్‌కు కొత్త వేతనాలు సిఫారసుచేసే కమిషన్‌ను ప్రభుత్వము నియమించాలని కళాశాలలలోని అధ్యాపక సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం యు జి సి స్కేళ్లను అమలు పరచాలని, కర్ణాటక తదితర రాష్ట్రాలకుతలే మన రాష్ట్రంలోకూడా ట్యూటర్లు డెమాన్‌స్ట్రేటర్ల పదవులను లెక్చరర్ హోదాకు పెంచాలని శ్రీ సూర్య ప్రకాశ్ రెడ్డి కోరారు

నాటుబాంబులతయారీ నిరోధానికి చర్యలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 5

రాష్ట్రంలో నాటుబాంబుల తయారీ నిరోధానికి పోలీసులు గట్టి చర్యలు గైకొంటున్నారని మధ్యతరహా ఇరిగేషన్ మంత్రి శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు నిన్న రాష్ట్ర విధాన పరిషత్‌లో చెప్పారు

నాటుబాంబుల తయారీని గురించి, గుంటూరు, మంగళగిరి, మహబూబ్‌నగర్ కోయిలకుంట్ల ఖమ్మంనుండి సమాచారం అందినదని శ్రీ పి రాజగోపాల్ నాయుడుకు మంత్రి సమాధానం చెప్పారు.

వివిధ ప్రాంతాలలో ఐదుగురువ్యక్తులను అరెస్టుచేసి, వారినుండి కొన్ని నాటుబాంబులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసు దర్యాప్తు పూర్తికానే దోషులపై కేసులు దాఖలుచేయగలరనికూడా మంత్రిచెప్పారు.

నాటుబాంబులు తయారుచేసే వారికి, రాజకీయపార్టీలకు ఏ రకమైన సంబంధమున్నదా అనే అంశంపైకూడా దర్యాప్తు జరుగుతున్నదని ఆయన చెప్పారు.

కచ్చతీవు బదలీపై మద్రాసు హైకోర్టులోరిట్

మద్రాసు, జూలై 5 (పి.టి.ఐ)

సెంట్రల్ గవర్నమెంటు ఆమోదం పొందకుండా, రాజ్యాంగాన్ని సవరించకుండా కచ్చతీవును శ్రీలంకకు బదలీచేయ్యరాదని ప్రభుత్వాన్ని నిరోధిస్తూ ఆదేశం జారీచేయ్యాలన్న అభ్యర్థనతో జనసంఘ్ తమిళనాడుశాఖ తరపున మద్రాసు హైకోర్టులో నిన్న రిట్ దాఖలు చేశారు

రాజ్యాంగాన్ని సవరించకుండా భారత భూభాగాన్ని దత్తం చెయ్యడం చెల్లదనీ, తమిళనాడు రాష్ట్రంలోభాగమైన కచ్చతీవు బదలీవల్ల రాష్ట్ర విస్తీర్ణం తగ్గుతుందనీ ఈ సందర్భంలో రాజ్యాంగంలోని మూడవ అర్టికల్ క్రింద ఏ నిబంధనలను పాటించలేదు కాబట్టి కచ్చతీవు బదలీకి భారత-శ్రీలంక తుదిదృష్టిలున్న ఒప్పందం చెల్లదని రిట్ దరఖాస్తులో చెప్పారు.

బోధన్ మార్కెటింగ్ సంఘం ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, జూలై 5

బోధన్ సహకార మార్కెటింగ్‌సంఘం ఎన్నికలు యిటీవల జరిగి, అధ్యక్షులుగా శ్రీ కొత్త గోవిందు ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా శ్రీ కె. జనార్దనరెడ్డి, డైరెక్టర్లుగా సర్వశ్రీ భాస్కరరావు మనోహర్‌రావు వసంత్‌రావు, సత్యనారాయణ, శ్రీ పి రావు, శ్రీగిరిరావు, శ్రీభాగవాన్ ఎన్నికైనారు.

విద్యుత్తు లేనందువల్ల ఆస్పత్రుల్లో ప్రాణనష్టం జరగలేదని వివరణ

లక్నో, జూలై 5 [పి.టి.ఐ]

విద్యుత్ సరఫరా అకస్మాత్తుగా ఆగిపోయిన కారణంగా ఉత్తరప్రదేశ్ ఆస్పత్రులలో రోగులు మరణించారనే ఆరోపణను రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ ఎన్. డి తివారి నేడు విధాన సభలో ఖండించారు.

అయితే ఆస్పత్రులలో విద్యుత్ సరఫరా విషయంలో ఏర్పాటును మెరుగుపరచడం అవసరమనీ. ఆరోగ్య పరిస్థితి కాస్త మెరుగు కాగానే ఆస్పత్రులన్నింటికీ జనరేటర్ల సౌకర్యం ఏర్పాటు చేస్తామనీ ఆయన చెప్పారు.

విద్యుత్ సరఫరా ఆగిపోయిన కారణంగా ఆస్పత్రులలో ఎవ్వరూ మరణించలేదని ఆయన చెప్పారు

అలహాబాద్‌లోని స్వరూప్‌రాణి మెడికల్ కాలేజి ఆస్పత్రిలో విద్యుత్ సరఫరా అకస్మాత్తుగా నిలిచిపోయిన పరిస్థితిలో ఒక శిశువు మరణించిందని పత్రికలలో వార్తలు రావడం [illegible]

రవాణాసంస్థల నిధులపై ప్రతి యేడాదీ సమీక్ష

ప్రణాళికా సంఘం అంగీకరించినట్టు కేంద్రమంత్రి త్రిపాఠి ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 5 (పి.టి.ఐ)

రాష్ట్ర ప్రణాళికలలోను, రైల్వేపథకాలలోనూకూడా వలసిన కేటాయింపులు చేయడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వాల అధ్యక్షానికల రవాణాసంస్థల నిధుల అవసరాలను ఏ సంవత్సరానికి ఆసంవత్సరం సమీక్షించడానికి ప్రణాళికాసంఘం అంగీకరించినట్టు కేంద్రమంత్రి కమలాపతి త్రిపాఠి నేడు ఇక్కడ చెప్పారు

రైల్వే మంత్రిత్వశాఖనుండి పెట్టుబడి రూపేణా ఏమీ ఆందడంలేదని రవాణా కార్పొరేషన్లను ఏర్పాటుచేసిన దృష్ట్యా నిధుల విషయాన్ని ప్రణాళికా సంఘానికి సూచించినట్టు ఆయన చెప్పారు.

రోడ్డు రవాణా అభివృద్ధిమంత్రి సాయాసంస్థ సమావేశాన్ని పారంభిస్తూ ఆయన పేర్కొంగా చెప్పారు.

ఒకేచోట పన్నులేసే పద్ధతిపై టూరిస్టు బస్సు సౌకర్యాల పరిశీలనకు అమలుకు సంబంధించి పని మందకొడిగా సాగుతున్నదనీ, మరిన్ని జాప్యాలేకుండా దాని అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

నిర్దిష్టమైన కొన్ని మార్గాలలో ఓపన్ టయిలర్ బస్సులు నడిపే ప్రతిపాదన ను పరిశీలించవలసిందిగా కూడా రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన కోరారు

పెట్రోలియం ఉత్పత్తుల వాడకాన్ని తగ్గించే నిమిత్తం ఆ ప్రతిపాదనలు చేశారు.

బెర్తు, ట్యూబులు, పథనంగా బస్సులు టక్కుంకు ఉపయోగించే బాక్సైటను పసావిస్తూ ఆపరిశ్రమ ఒక పంపిణీ పథకాన్ని రూపొందించిందని శ్రీ త్రిపాఠి చెప్పారు

రాష్ట్రాలమధ్యవిద్యుచ్ఛక్తి అమ్మకం రేట్లు నిర్ధారణ

11న బోర్డు చైర్మన్ల సమావేశం

న్యూఢిల్లీ, జూలై 5 (పి.టి.ఐ)

ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి అమ్మకానికి రేట్ల నిర్ణయంకోసం మార్గదర్శక సూత్రాలు రూపొందించడం ఇంకా తదితర అంశాలగురించి చర్చించడానికి రాష్ట్రాల విద్యుచ్ఛక్తిబోర్డుల చైర్మన్ల సమావేశం ఈనెల 11న జరుగుతుంది

యూనియన్ ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ కె.సి పంత్ పార్లమెంటరీ సలహాసంఘ సమావేశంలో సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ ప్రాంతాలను వేర్వేరుగా పాంతీయ పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అయిదవ ప్రణాళికలో సంకల్పించడమైనదని, ఉత్తర దక్షిణ ప్రాంతాలలో కాత్కాలికంగా కేంద్రాలు పనిచేయనారంభించాయని మంత్రి అన్నారు

కృష్ణానదీజలాల బోర్డు సమావేశం

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణానదీజలాల ట్రిబ్యునల్ అవార్డు పెన్డింగ్‌కు పరిష్కారం పెట్టుకున్న అభ్యర్థనలను పరిశీలించడానికి ట్రిబ్యునల్ ఈ నెల 15న సమావేశం కాగలదని తూడా మంత్రి పకటించారు.

1969 లో ఏర్పాటుచేసిన గోదావరి నదీజలాల ట్రిబ్యునల్ గురించి ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ఒరిస్సా రాష్ట్రాలు తమ తమ వాదాలన్నీ దేప్రదం పూర్తిఅయినదని న్యాయ పరిష్కారం త్వరలో జరుగగలదని మంత్రి శ్రీ పంత్ ప్రకటించారు

రోటరీక్లబ్ అధ్యక్షుని పదవీ స్వీకరణ

(ఆంధ్రభూమి పత్రినిధి)

హైదరాబాద్, జూలై 5

హైదరాబాద్ రోటరీక్లబ్ అధ్యక్షులుగా ఎన్నికయిన కేవలాల్ అధియా డైరెక్టర్ల బోర్డు ఇతర సభ్యుల పదవీ స్వీకారోత్సవం మొన్నరాత్రి రిట్జు హోటల్‌లో జరిగింది

మాజీ రోటరీ జిల్లా గవర్నర్ కిర్పాలి కొత్త అధ్యక్షులు అధియాను అధ్యక్ష స్థానంలో కూర్చోపెట్టగా ఆయన కార్యదర్శి రామ్‌సింగ్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు మానిక్ అర్కే డైరెక్టర్ బోర్డు ఇతర సభ్యులు పదవులు చేపట్టారు.

రేషన్ దుకాణదార్ల సమావేశం

హైదరాబాద్, జూలై 5

జంట నగరాలలోని ఆహార ధాన్యాల రేషన్ దుకాణ దారుల సంఘ సర్వసభ్య సమావేశం హైదరాబాద్ సిద్దయ్యర్ బజార్‌లోని బహిరి భవనంలో శ్రీ బి నారాయణ్‌గుప్త అధ్యక్షతన ఈనెల 8వ తేదీ నాడు సాయంకాలం 5 గంటలకు జరుగుతుంది

నిజామాబాద్ టాక్సీ డ్రైవర్ల సహకార సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జూలై 5

నిజామాబాదు టాక్సీ డ్రైవర్ల సహకార సంఘం ఎన్నికలు తాలూకా సహకార కార్యాదికారి శ్రీ రాజేశ్వర్‌గుప్త పర్యవేక్షణలో జరిగినవి

శ్రీ షేక్ అహమద్ అధ్యక్షులుగాను; శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ఉపాధ్యక్షులుగాను, శ్రీ డి యెల్లాగౌడ్ పధాన కార్యదర్శిగాను; సర్వశ్రీ అబుల్ కాదర్, మహమ్మద్ సత్తార్, మహమ్మద్ అలీ మరియు సయ్యద్ మహమూద్‌లు డైరెక్టరుగాను ఎన్నికైనారు.

Printed by K. N. Parthasarathy B.A. for the Proprietors of The Deccan Chronicle Press 16 Sarojini Devi Road Secunderabad Managing Editor and Publisher K. N. Nandagopal. L.M.E.E. Editor Gopi Sastry.

దొంగనోట్ల ముద్రణ కేసుపై దర్యాప్తు

కౌన్సిల్‌లో మంత్రి కృష్ణమూర్తి నాయుడు వివరణ

(ఆంధ్రభూమి పత్రినిధి)

హైదరాబాద్, జూలై 5

గుంటూరు జిల్లాలో రెండు రూపాయల దొంగనోటను ముద్రించిన వారికి కూడా నాసిక్ సెక్యూరిటీ ప్రెసికు సరఫరాచేసే విదేశీసంస్థయే జారీకు సరఫరా చేసిందా అనే విషయాన్ని తెలుసుకోవడానికి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారని మధ్యతరహా నీటివనరుల శాఖమంత్రి వి కృష్ణమూర్తినాయుడు నిన్న విధాన పరిషత్‌లో ఒకరాల సమయంలో చెప్పారు

ఆదొంగనోట్ల ముద్రణలేనున్నిమిశాలను అరెస్టుచేసాం

ఆ ముఠాలో మొత్తం పదిమంది ఉన్నారనీ వారిలో ఒకరు మాత్రం ఇంకా అరెస్టు కాకుండా తప్పించుకు తిరుగుతున్నారనీ శ్రీ వై. వి కృష్ణారావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి కృష్ణమూర్తి నాయుడు చెప్పారు

నిందితులలో ఒకరైన శ్రీమతి సరోజినీ దేవి ఒక ట్యూటోరియల్ కాలేజి నడుపుతున్నారనీ, అట్టి టోరియల్ కాలేజి అవరణలోనే ముద్రణాయంత్రాలు, దొంగనోట్లు పోలీసులు పట్టుకున్నారనికూడా ఆయన చెప్పారు ఒక ప్రమాదంలో సరోజినీదేవి మరణించినట్టు ఆస్పత్రినుంచి ఇంకా దర్యాప్తు జరుగుతున్నట్టు కూడా ఆయన చెప్పారు.

కోయంబత్తూరు, మద్రాసులోని వారితో సహా హైదరాబాద్ విజయవాడ తదితర కోర్టులోని వారితో కూడా ఆ ముఠాకు సంబంధాలు ఉన్నాయని అనుమాన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు దర్యాప్తుపూర్తిఅయిన అనంతరం వేరు సులపై చర్యగైకొంటామని ఆయనచెప్పారు.

న్యూ సైన్స్ కాలేజి

అమీర్‌పేట, హైదరాబాదు

దిగువ సబ్జెక్టులకు పట్టిత శిక్షణాలపై జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుతున్నవి

1. ఇంగ్లీషు 2. సంస్కృతము 3. ఎకనామిక్స్ 4. కామర్స్ 5. సివిక్స్ 6. కెమిస్ట్రీ 7. బాటనీ 8. జువాలజీ

అభ్యర్థి సంబంధిత సబ్జెక్టులో కనీసం 50% మార్కులతో మొదటి లేదా రెండవ తరగతి పాస్ గ్రాడ్యుయేట్ అయివుండాలి

పూర్తి వివరాలతో దరఖాస్తులు దిగువ సంతకంచేసినవారికి 10-7-1974వ తేదీలోగా చేరాలి అభ్యర్థి సర్వీసులో వున్నట్లయితే తన దరఖాస్తును పాపర్ ఛానల్‌లో పంపాలి

ప్రిన్సిపాల్
(B.A.P.)

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

ప్రకటన

ఐదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో కోత ఉత్పత్తిని అభివృద్ధిపర్చే నిమిత్తం సాలుకు రు. 800 లక్షలకు పైగా సివిల్ పనులకుగాను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గొప్ప విస్తరణ పథకాన్ని చేపట్టనున్నది

సివిల్ పనులు దిగువ తెల్పిన విధంగా మా వివిధ కాలరీస్‌లో గలవు.

కొత్తగూడెం కాలరీస్	ఖమ్మం జిల్లా
ఇల్లందు కాలరీస్	
మణుగూరు	
గోదావరి ఖని కాలరీస్	కరీంనగర్ జిల్లా
బెల్లంపల్లి	ఆదిలాబాద్ జిల్లా
మందమర్రి	
రామకృష్ణాపూర్	

రైల్వేలు, పి డబ్ల్యు డి; ఎంక్వైరీ బోర్డు, మరియు మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసులతో రిజిస్టరైన పనుల కింద కాంట్రాక్టరు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌తో రిజిస్టరు చేసుకొనవలసిన మరియు ఇండెంటు పిలువబడినపుడు టెండరు ప్రకటనలు వారికి పంపబడును

రిజిస్టేషన్ ఫారాలు సూపరింటెండింగ్ ఇంజనీరు (సివిల్) ఎస్. సి. కంపెనీ లిమిటెడ్: పోస్ట్ కొత్తగూడెం కాలరీస్, ఖమ్మం జిల్లా మరియు సూపరింటెండింగ్ ఇంజనీరు సివిల్), ఎస్. సి. కంపెనీ లిమిటెడ్; బెల్లంపల్లి, ఆదిలాబాదు జిల్లా నుండి పొందవచ్చును.

జనరల్ మేనేజర్
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,
కొత్తగూడెం కాలరీస్ పోస్ట్,
ఖమ్మం జిల్లా (ఆం. ప్ర)

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 27

Applications are invited for undermentioned posts. Age as on 1-1-1974 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for certain categories of displaced persons from erstwhile East Pakistan, repatriates from Burma and Sri Lanka, and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Dholpur House, Shahjahan Road, New Delhi-110011. Requests for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from erstwhile East Pakistan who migrated on or after 1-1-1964 but before 25-3-1971 and to repatriates from Burma and Sri Lanka who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 2 (Re. 2 for Scheduled Castes and Scheduled Tribes) 6th August, 1974 (16th August, 1974 for applicants from abroad and for those in the Andaman & Nicobar Islands and Lakshadweep). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 8, 11, 15 and 24 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 10 and 21 temporary but likely to be made permanent. Posts at S. Nos. 1, 2, 3, 4, 5, 7, 8, 9, 12, 14, 15, 17, 18, 19, 22, 23 and 25 temporary but likely to continue indefinitely. Post at S. No. 13 temporary but likely to continue on long term basis. Post at S. No. 20 temporary but likely to continue.

One post each at S. Nos. 10 and 25 reserved for Scheduled Tribes candidates. Post at S. No. 15 reserved for Scheduled Castes candidates who alone need apply. Three posts at S. No. 23 and post at S. No. 24 reserved for Scheduled Castes candidates, failing which reserved for Scheduled Tribes candidates and failing both to be treated as unreserved. One post at S. No. 25 reserved for Scheduled Tribes candidates, failing which reserved for Scheduled Castes candidates and failing both to be treated as unreserved. One post at S. No. 10 reserved for Scheduled Tribes candidates belonging to the category of Emergency Commissioned/Short Service Commissioned Officers who were commissioned in the Armed Forces on or after 9-11-1962 but before 10-1-1968 or who had joined any pre-Commission training before the latter date, but who were commissioned after that date and are released/invalided owing to disability attributable to military service due to be released, if such a suitable candidate available, otherwise the post will be treated as unreserved.

1. One Chief Exhibition Officer, Directorate of Advertising & Visual Publicity, Ministry of Information & Broadcasting. Pay Rs. 1100—50—1400. Age limit 45 years. Qualifications essential (i) Degree of a recognised university or equivalent. Or Degree/Diploma in Art of a recognised university or equivalent. (ii) Good knowledge of display methods and experience of designing or organising exhibitions. (iii) About eight years' experience of publicity and public relations work, including writing of themes for exhibitions etc. (iv) About four years' administrative experience in a responsible capacity.

2. One Senior Scientific Officer, Grade I, Gas Turbine Research Establishment, Bangalore, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 700—50—1250. Age preferably below 40 years. Qualifications essential (i) At least second class degree in Instrument Technology of a recognised university or equivalent. (ii) About four years' experience in instrumentation for research, development and testing of aero-engines and components.

3. Two Senior Scientific Officers, Grade II, Gas Turbine Research Establishment, Bangalore, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) At least second class degree in Mechanical Engineering of a recognised university or equivalent. (ii) Two years' experience in mechanical design/tool design engineering with aircraft/aero engine/mechanical engineering industry or organisation.

4. Three Senior Scientific Officers, Grade II, Gas Turbine Research Establishment, Bangalore, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) At least second class degree in Mechanical/Aeronautical Engineering of a recognised university or equivalent. (ii) Two years' experience in research/design/development/stressing of gas turbine engines and components.

5. One Senior Scientific Officer, Grade II, Gas Turbine Research Establishment, Bangalore, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) At least a second class degree in Aeronautical/Mechanical Engineering of a recognised university or equivalent. (ii) About two years' experience in aircraft propulsion on problems of aircraft-engine performance analysis.

6. One Lecturer in Mechanical Engineering, Delhi College of Engineering, Delhi, Delhi Administration. Pay Rs. 400—40—800—50—950. Age limit 35 years. Qualifications essential: At least second class degree in Mechanical Engineering of a recognised university or equivalent with at least three years' teaching/research/professional experience. Or At least second class Master's degree in Mechanical Engineering of a recognised university or equivalent.

7. One Assistant Engineer (Mechanical), Ministry of Shipping & Transport (Transport Wing). Pay Rs. 550—40—740—35—810—EB—35—880—40—1000—EB—40—1200. Age limit 35 years. Qualifications essential Degree in Mechanical Engineering of a recognised university or equivalent. OR (i) Diploma in Mechanical Engineering of a recognised institution or equivalent. (ii) Five years' experience in a large mechanical or marine workshop or organisation in a responsible capacity.

8. Eight Junior Scientific Officers, Gas Turbine Research Establishment, Bangalore, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 350—25—500—30—590—EB—30—860 (Existing). Age limit 35 years. Qualifications essential (i) A degree of a recognised university or equivalent. (ii) About two years' experience in journalism or editorial work or publicity work involving production of publicity materials.

22. Twenty-one Research Assistants, Central Institute of Indian Language, Mysore, Department of Education, Ministry of Education & Social Welfare. Pay Rs. 325—15—475—EB—20—375. Age limit 30 years. Qualifications essential: For 20